ANDHRA JYOTI VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★ Telephone 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 12 :: సంచిక 26 | విజయవాడ, జులై 26, 1971 సోమవారం | 6 పేజీలు :: 15 పైసలు

ఘంటా చుట్టలు
శ్రేష్ఠమైనవి.
అందుకంటె ఇవి ఇతర చుట్టలవలె మీ అమూల్యమైన లాలాజలం అనే ఉమ్మివి విస్తారంగా బయటకు పోవీయక మీ తీర్పుకు తోడ్పడును.
Depot
N H R. Nagar
4Lane, GUNTUR
రేవతి టుబాకో కంపెనీ,
గాంధీనగర్, హైదరాబాద్ (A P.

కనిపించుటలేదు
నా కుమారుడు
రావూరి శ్రీనివాసప్రసాద్
వయస్సు సం॥ 16లు.
ఆచూ తెలిసిన వారికి తగిన బహుమతి యివ్బబడును.
రావూరి గంగయ్య,
కంట్రాక్టరు.
కొత్త పాల్వంచ, బుమ్మంతిల్లా.

కోర్టు పరిశీలననుంచి ఆస్తి సంబంధమైన చట్టాల మినహాయింపు

బుధవారం లోకసభలో న్యాయమంత్రి ప్రతిపాదించనున్న సవరణబిల్లు ముఖ్యోద్దేశం

రాజ్యాంగం హామీ ఇచ్చిన ఆస్తి హక్కులకు భంగం కలిగినప్పటికీ రక్షణ వుండబోదట

న్యూఢిల్లీ, జులై 25—

ఆస్తి సంపాదనకు సంబంధించిన శాసనాలు కోర్టుల పరిశీలనకు అతీతమైనవిగా చేయడానికి కేంద్ర ప్రభుత్వం సంకల్పించినట్టు తెలుస్తున్నది.

ఈ చర్య ప్రకారం స్వాధీనం చేసికొన్న ఆస్తులకు నష్టపరిహారం చెల్లించడానికి సంబంధించిన విషయాలను మాత్రమే కాక రాజ్యాంగంలోని 191 (ఎఫ్) సూత్రాన్ని అనుసరించి ఆస్తి సంపాదనకు రక్షణకు, విక్రయానికి హామీనిచ్చిన హక్కును తొలగించడానికి ఉద్దేశించిన శాసనాలు కూడా కోర్టులలో ప్రశ్నించడానికి వీలులేనట్టిని కాగలవు.

ఈ లక్ష్యంకోసం తలపెట్టిన బిల్లుకు కేంద్ర ప్రభుత్వం తుదిమెరుగులు దిద్దింది. రాజ్యాంగంలోని 31 (2) బిలంనలో మార్పులు చేయడం ఈ బిల్లు ముఖ్యోద్దేశం.

ఈ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే వచ్చే బుధవారం లోకసభలో ప్రవేశపెట్టనున్నారు.

కొత్త బిలంద్వారా ప్రకారం "నష్టపరిహారం" అనువదానికి బదులు "మొత్తం" అన్న పదాన్ని ఉపయోగించవలసివుంటుంది. పరిహారం కాకుండా ఇతర రూపాలలో పాక్షికంగా లేదా పూర్తిగా చెల్లించవలసిన చెల్లింపుల విషయంలో ఆస్తి శాసనాలను కోర్టులలో ప్రశ్నించడానికి గల అవకాశాలను తొలగించడం ఈ కొత్త బిలంద్వారా ముఖ్యోద్దేశం. ఇంతే కాకుండా 31 (సి) పేరుతో కొత్త బిలంద్వారా చేర్చాలని కూడా బిల్లు హామీనిస్తున్నది.

రాజ్యాంగంలోని 39 (బి) (సి) సూత్రాలలో పొందుపరచిన రెండు ఆదేశిక విధానాలను నెరవేర్చడానికి చేయగల శాసనాలను కోర్టులు పరిశీలించి తొలగించడాన్ని ఈ కొత్త బిలంద్వారా కోరుతున్నది.

అంటే రాజ్యాంగంలోని 13, 14, 31 సూత్రాల ప్రకారం పౌరులకు హామీనిచ్చిన హక్కులకు ఎటి భంగం కలిగినప్పటికీ కోర్టులలో ఆ విషయమై ప్రశ్నించడానికి అవకాశం వుండదన్నమాట.

ఈ బిలును ప్రతిపాదించేముందు ప్రాథమిక స్వత్వాలను సవరించడానికి పార్లమెంటుకు గల హక్కును పునరుద్ధరించే మరొక బిలును కూడా ప్రవేశపెట్టగలరని భావిస్తున్నాడు.

అంబేగోలక్‌నాథ్ కేసులో సుప్రీంకోర్టు చెప్పినట్టిదాన్ను బిల్లు కావించడం జరగలదన్నమాట.

రాజ్యాంగంలోని 13 వ మాత్రం కింద చేయగల ఎటి సవరణనైనా బిల్లు సమ్మతం కాకుండా చేయగం బిలందన ఈ సూత్రంలో ఏటి చేరికా కాకుండా బిల్లు పుష్టం చేస్తున్నది.

రాజ్యాంగంలోని 13 వ మాత్రం ప్రాథమిక స్వత్వాలను భంగపరచే శాసనం చేయడం నుంచి పార్లమెంట్‌ను, రాష్ట్ర శాసనసభలను ఓరోధిస్తున్నది

368 సూత్రానికి సంబంధించినంతవరకు కొత్త బిలును రాజ్యాంగం 24వ సవరణగా పరిగణించవలసి వుంటుంది.

తమిళనాడు శాసన మండలిలో జులై 24 వ తేదీన విద్యామంత్రి శ్రీ నెడుంజెళియన్ మాట్లాడుతూ. విద్యకు సంబంధించిన అన్ని స్థాయిలలో క్రమంగా తమిళాన్ని బోధన భాషగా ప్రవేశపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయమై వున్నట్టు ప్రకటించారు.



బంగ్లాదేశ్ సహాయనిధికి పదకొండువందల రూపాయలను యివ్వడానికి న్యూఢిల్లీ వచ్చిన కైబర్ కనుమవాసుల సభలో ప్రసంగిస్తున్న ప్రధాని ఇందిరా గాంధి

లోకం తీరు

"ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టరుగారు తనిఖీచేసి అసంతృప్తిని వ్యక్తపరిచారట."

"హఠాత్తుగా తనిఖీ చేస్తే ఆసుపత్రేకాదు. ఏ కార్యాలయమైనా అలాగే వుంటుంది".

ఢాకా నగరంలో భీషణ సమరం

బంగ్లాదేశ్ స్వాతంత్ర్యయోధులు విద్యుత్ కేంద్రాలను, గ్యాస్ పైపులనుధ్వంసంచేశారట

ఢాకా, జులై 25—

ఢాకాలో నిన్న తెల్లవారుఝామున స్వాతంత్ర్యయోధులకు, పాకిస్తాన్ సేనలకు మధ్య పోరాటం జరిగింది. కీలకమైన గ్యాస్‌పైపులను బంగ్లాదేశ్ యోధులు పేల్చివేయడంతో ఢాకాలో గ్యాస్ కొరత ఏర్పడింది.

ఢాకాలో ఈవరకే విద్యుచ్ఛక్తి కేంద్రాలను బంగ్లాదేశ్ స్వాతంత్ర్య యోధులు పేల్చివేశారు.

మొన్న రాత్రి పాకిస్తాన్ సేనలకు, స్వాతంత్ర్య యోధులకు మధ్య ప్రారంభమైన పోరాటం ఉన్న ముగిసినది.

ఉన్న తెల్లవారేసరికి నారాయణగంజ్ రోడ్డుపైగల జాతీయదారి వంతెనను బంగ్లాదేశ్ స్వాతంత్ర్యయోధులు పేల్చివేశారు.

పాకిస్తాన్ సేనలకు, సంఘవిద్రోహ శక్తులకు మధ్య పోరాటం జరుగుతున్నట్టు పాకిస్తాన్ పోలీసులు ధ్రువీకరించారు.

ముజిబుర్ రహమాన్ విడుదలకు సమితి జోక్యం చేసుకొనాలి

ఢాకా, జులై 25— బంగ్లా బంధు ముజిబుర్ రహమాన్‌ను వెంటనే విడుదల చేయడానికి సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ జోక్యం చేసుకోవాలని కోరుతూ అమెరికాలోని బంగ్లాదేశ్ శరణార్థ ఉద్యోగులు ఒక పిటిషన్ సమర్పించారు.

పిటిషన్‌పై సంతకాలు చేసిన అడ్మిరల్ అఫిఎతిగా ముజిబుర్ రహమాన్‌ను అరెస్టు చేశారని, అయనను రహస్య సైనిక వ్యవస్థానం విచారిస్తుందని పాకిస్తాన్ ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ చేసినప్రకటనను ఆ పిటిషన్‌లో ఉదహరించారు.

ముజిబుర్ రహమాన్ మానవ హక్కులకు విఘాతం కలిగిస్తున్నారని, ఆయన జీవితానికి ప్రమాదం ఏర్పడినదని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. యాహ్యాఖాన్ సైనిక పాలన బంగ్లాదేశ్‌లో 1971 మార్చి 25 వ తేదీ నుంచి జాతిహత్యా కాండకు ఒడిగట్టినదని ఆయన అన్నారు.

అందువల్ల బంగ్లాదేశ్‌లో జాతి హత్యా కాండకుపర్యవసించడానికి యత్నించాలని, ముజిబుర్ రహమాన్‌ను వెంటనే విడుదల చేయడానికి జోక్యం చేసుకోవాలని ఆ పిటిషన్‌లో ఉథాంట్‌ను విజ్ఞప్తి చేశారు.

పాకిస్తాన్‌కు అమెరికా పోలీసు నిపుణులు

తూర్పు బెంగాల్‌లో తిరుగుబాటును అణచివేయడంలో పశ్చిమ పాకిస్తాన్ అధికారులకు సలహా యివ్వడానికి పోలీసు నిపుణులను అమెరికా పంపగలదని వచ్చిన వార్తలను వ్యాఖ్యానించడానికి రిపోర్టులు అధికార వర్గాలవారు నిరాకరించారు.

అన్నామలై యూనివర్శిటీ తాత్కాలికంగా మూసివేత

అన్నామలైనగర్, జులై 25— విద్యార్థులకు, పోలీసులకు మధ్య సంఘర్షణలు చెలరేగిన కారణంగా అన్నామలై యూనివర్శిటీని నిన్న తిరిగి ఉత్తర్వు జారీ చేసే వరకు మూసివేశారు.

తమిళనాడులో ప్రతిపంట అభివృద్ధికి తలపెట్టిన నాలుగేళ్ల విస్తృత కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం పంజాబు చేసినట్టు మద్రాసు వార్త.

విశ్వసృష్టి రహస్యాల పరిశోధనకు కొత్త యత్నం

అపోలో-15 ప్రయోగానికి సన్నాహాలు సమాప్తి

కేప్‌కెనెడీ జులై 25—

అపోలో-15 రోదసినౌకలో "రోవర్ బాయిస్" రేపు చంద్రమండల యాత్ర ప్రారంభించనున్నారు. విశ్వ రహస్యాలను కనుగొనడంలో ఈ ప్రయోగం పెద్ద ముందడుగు కాగలదని అమెరికన్ శాస్త్రవేత్తలు విశ్వసిస్తున్నారు.

ఈ కొత్త చంద్రలోక యాత్ర కు మొత్తం 44 కోట్ల 60 లక్షల డాలర్లు ఖర్చు కాగలదని అంచనా వేస్తున్నారు.

ఈ యాత్రలో ఉపయోగిస్తున్న నౌక బ్యాటరీ సహాయంతో నడుస్తుంది. ఈ రోదసి నౌక విలువ 80 లక్షల డాలర్లు. ఈ కొత్త రోదసి నౌకకు "రోవర్" అని పేరు పెట్టారు. దీనిలో రెడ్ స్కాట్, జేమ్స్ ఇర్విన్‌లు చంద్రమండలం మీద దిగి, అక్కడి ఒక కొండ ఎక్కుతారు. చంద్రుని ముఖద్వారంలో ఇంతకాలంగా శాస్త్రజ్ఞులకు అగమ్యగోచరంగా వున్న ప్రదేశం రహస్యాలను పేలు చేస్తారు పెక్కు విశ్లేషణలు పుట్టు పూర్వోత్తరాలను పరిశోధన జరుపుతారు.

వారు చంద్రమండలం మీద వుండి పరిశోధనలు నిర్వహిస్తున్న సమయంలో మరొక వ్యోమగామి ఆల్ఫ్రెడ్ వోర్డెన్ కమాండ్ మాడ్యూల్‌లో చంద్రుని చుట్టూ తిరుగుతూ నౌకేరాలు ఇతర పరికరాల సహాయంతో చంద్రగోళంలోని 20 వంతులదాగాన్ని పరిశీలిస్తారు.

ఈ కొత్త చంద్ర యాత్రీకత్రయం కనుగొనగల కొత్త విషయాల కొన్ని విశ్వసృష్టి రహస్యాలను వెలుతెల్లం చేయగలవని భావిస్తున్నారు.

దాదాపు 400 కోట్ల సంవత్సరాల క్రితం శూన్యాకాశంలో అతిభయంకరమైన సంఘర్షాలు జరిగి చంద్ర, భూమండలాలు, సూర్యకుటుంబంలోని ఇతర గ్రహాలు ఏర్పడినవని విశ్వసిస్తున్నారు. ఈ సిద్ధాంతం ఎంతవరకు నిజమైనదో అపోలో-15 పరిశోధనలు నిరూపించగలవని భావిస్తున్నారు.

ఈ "రోవర్" నౌక గంటకు 16 కి॥ మీ॥ చొప్పున అతిశీఘ్రంగా చంద్రమండలం మీద మొత్తం 78 గంటలలో 92 చదరపు కిలో మీటర్ల ప్రయాణం చేయవలసివుంటుంది.

చంద్రగోళంమీద కాదును ఉపయోగించడం ఇదే ప్రథమం కాలేదు. ఇప్పటి అమెరికన్ వ్యోమగాములు ఈ కారులో సుమారు 20 గంటలపాటు ప్రయాణం చేశారు.

వారు చంద్రోపరితలంమీద మొత్తం 67 గంటలు వుంటారు. అంటే అపోలో-14 యాత్రికులు అలాన్ షెప్పర్డ్, ఎడ్గార్ మిచెల్ కంటె రెండింతల కాలం చంద్రగోళంమీద గడుపుతారన్నమాట.

సోవియెట్ యూనియన్ లోయిస్-11 యాత్రవలె తమ కొత్త వ్యోమగాములు ఎటి దుర్ఘటనకు గురికావలసిన పరిస్థితి కలుగలేదని కాదు ధృవంగా పరిశీలిస్తున్నట్టు అమెరికన్ శాస్త్రవేత్తలు తెలియజేశారు.

దూకత్వంలో మూడు గంటలు వున్న తర్వాత కాటర్న్ రాకెట్‌లో మూడవదశ కార్యక్రమం ప్రారంభమై అపోలో-15 నౌకను చంద్రమండలంచైపు ఎంపడానికి ప్రయత్నిస్తుంది. అట్టి సమయంలో కమాండ్ పిలట్ విడిపోయి లూనార్ ల్యాండర్‌తో అనుసంధానాన్ని పొందుతుంది.

కిప్పెన జేమ్సుకుకి దక్షిణ పసిఫిక్ ప్రాంతానికి వైజ్ఞానిక పరిశోధనలు జరపడానికి మొట్టమొదటిసారిగా వెళ్ళినప్పుడు ఉపయోగించిన నౌకపేరు "ఫాల్కన్" అమెరికన్ వ్యోమగాములు ఉపయోగించనున్న నౌకకు కూడా అదే పేరు పెట్టారు.

నాలు రోజుల తర్వాత జులై 30వ తేదీన "ఫాల్కన్" చంద్రోపరితలం మీద 8-11 కిలోమీటర్ల లోయ ప్రాంతంలో దిగడానికి సన్నద్ధమౌతుంది. ఆ సమయంలో ఈ నౌక నుంచి తీసే చంద్ర మండలం దృశ్యాలు కనివిని ఎరుగనట్టివి కాగలవని భావిస్తున్నారు.

లూనార్ ల్యాండర్ ఏడాంలో ఒక రాత్రి విశ్రాంతి తీసుకొన్న తర్వాత స్కాట్, ఇర్విన్‌లు తమ "రోవర్" నౌకనుంచి శాస్త్రీయ పరికరాలను తొలగించి హాడ్లేరిలి ప్రాంతం నుంచి నాలుగు కిలోమీటర్ల దూరం నడుపుతారు.

చంద్రోపరితలంమీద ఇటి దిబ్బలు చాల కలవు కాని, వాటి పుట్టుపూర్వోత్తరాలు ఇప్పటివరకు రహస్యంగానే వున్నాయి.

ఎనిమిది గంటల తర్వాత చంద్రగ్రామములు తిరిగి "ఫాల్కన్"లో ప్రవేశించి. ఆగస్టు ఒకటవ తేదీవరకు విశ్రాంతి తీసికొంటారు.

అపోలో-15 యాత్రికులు తమ తిరుగు ప్రయాణం సందర్భంలో "హార్స్ అండ్ డిర్" అని పిలుస్తున్న వైజ్ఞానికప్రాంతంలో మరొక పరిశీలన జరుపుతారు. చిట్టచివరివారిగా ఆగస్టు రెండవ తేదీన వారు హాడ్లేదిలం ప్రాంతాన్ని ఆనుగుంటలపాటు సమగ్ర పరిశీలనలు జరుపుతారు. ఆగస్టు మూడవ తేదీన "రోవర్" నౌక తిరుగు ప్రయాణమై. "ఫాల్కన్"తో తిరిగి అనుసంధానాన్ని పొందుతుంది తర్వాత ముగ్గురు వ్యోమగాములు చంద్రుని చుట్టూ రెండు రోజులు ప్రదక్షిణం చేశారు. ఇట్టి సమయంలో వారు 35 5 కిలోం ఉష్ణగ్రహాన్ని ప్రయోగిస్తారు. ఈ ఉష్ణగ్రహం చంద్రి పర్యవసాన్తి, అయస్కాంత, నిర్యుచ్ఛక్తి మండలాల గురించి కనీసం ఒకసంవత్సరం పరకు రేడియో సంకేతాల ద్వారా సమాచారాన్ని అందజేస్తుంది.

ఆగస్టు ఎనిమిదవ తేదీన హాడ్లేలూలాను 8 రంగం 523 కిలోమీటర్లదూరంలో పసిఫిక్ సముద్రంలో అపోలో-15 రోదసీ నౌక దిగడం వల్లనెంతు రోజుల చంద్రలోక యాత్ర సమాప్తమౌతుంది.

డిటెన్షన్ రద్దు ఉత్తరువు అమలు

రాష్ట్రప్రభుత్వం ఆదేశం

హైదరాబాద్, జులై 25—ఎడవ, ఎదవ తరగతులు మినహాగా తక్కిన అన్ని క్లాసులకు జరిగిన వార్షిక పరీక్షలలో డిటెన్షన్ చేసిన విద్యార్థులను తరగతులలోకి ప్రమోట్ చేయాలని రాష్ట్రంలోని జిల్లా విద్యాధికారులందరికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువులు పంపింది

ఎడవ తరగతికి జిల్లా స్థాయిలోను, ఎదవ తరగతికి పబ్లిక్ స్థాయిలోను పరీక్షలు జరుగుతాయి.

ఈ కొత్త పుస్తకపులు 1970-71 విద్యా సంవత్సరం ఆఖరున జరిగిన వార్షిక పరీక్షలకుకూడా వర్తిస్తాయి.

1971-72 నుంచి వివిధ తరగతులకు నిర్వహించవలసిన పరీక్షలు పేపర్లు, ఎటి జిల్లా గురించి సమగ్రమైన ఆదేశాలు క్రమంగా జారీ అవుతాయి.

దేశం వార్షిక పరీక్ష విధానాన్ని రద్దు చేసిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటిది.

తెలంగాణా సమస్య

క్లిష్టదశకు చేరిన ఢిల్లీ సంప్రతింపులు

త్వరలో రావలసిందిగా బ్రహ్మానందరెడ్డికి ప్రధాని ఆహ్వానం?

ఇవే తుది చర్చలు కావాలని శ్రీ చెన్నారెడ్డి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జులై 25—

తెలంగాణా సమస్య గురించి ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ చెన్నారెడ్డి, కేంద్ర నాయకులకు మధ్య ఇక్కడ జరుగుతున్న చర్చలు నేడు క్లిష్ట దశకు చేరుకున్నాయి. ప్రస్తుతం సాగుతున్న చర్చలే తుది చర్చలు కావాలని శ్రీ చెన్నారెడ్డి కేంద్ర నాయకులకు స్పష్టంచేసినట్టు తెలియవచ్చింది

ఇది యిలా వుండగా, వచ్చే కొలది రోజులలోనే ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని సంప్రతింపులకు ఢిల్లీ రావలసిందిగా ఆహ్వానించనున్నట్టు కూడా తెలియవచ్చింది.

తాను కేంద్ర నాయకులతో జరుపుతున్న చర్చలు "ప్రోత్సాహకంగాను, సంతృప్తికరంగా"ను వున్నట్టు శ్రీ చెన్నారెడ్డి నేడు సి. టి. ఐ. విలేకరికి తెలిపాడు.

ముఖ్యమంత్రి ప్రకటన బుధవారం

నిన్న రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ. ప్రజాసమితి ప్రత్యేక (తెలంగాణా) రాష్ట్రం కొరకును పరిమంచుతున్నట్టు చేసిన ప్రకటనను స్వాగతిస్తూ శ్రీ చెన్నారెడ్డి. తాను చేసిన ప్రకటనను పట్టించుకొనవలసివస్తే చెప్పారు

(మిగతా 3వ పేజీలో)

ట్రాక్టర్ ప్రమాదంలో 7 గురి మృతి

జైపూర్, జులై 25— అల్వార్ జిల్లాలోని సరిసకలోని ఒక గుడిలో కి ఒక ట్రాక్టర్ ట్రాలీ పట్టీకొట్టి, పడిపోయినందున, ట్రాలీలో వున్న వారిలో ఏడుగురు దగ్గిపోయారు. నలుగురు గాయపడ్డారు.

ఈ దుర్ఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది.

గాయపడిన వారిని ఆసుపత్రిలోచేర్చారు వారు కోలుకుంటున్నారు.

పనామా రంగు పట్టినియా పొగాకులు. ఎంతో తేలిక, మెరుపు గలవి! వాటి రుచి, సువాసన పెంపొందించేందుకు పనామాలో పొందికగా అవి దట్టంగ బడినవి. దేశమంతటా విచక్షణావంతులైన పొగత్రాగు లక్షలాది ప్రజలు వీటిలోనే ఆనందడోలలలో తేలిపోతున్నారు.
ఎంతో మంచిది ఆనందానికి...,
ఎంతో మంచిది ఇతరులకు ఇచ్చేందుకు!

25 సంవత్సరాలు లక్షలాదికి పొగత్రాగుడు ఆనందం!

పనామా
ఒక మంచి సిగరెట్టు

గోల్డెన్ టొబాకో కంపెనీ లి., బొంబాయి-56
భారత దేశమందు ఇట్టిపరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

(GT (P)-701-TEL)

1971 జులై 26 సోమవారం
శ్రీ విరోధికృతు నామ సంవత్సర శ్రావణ శుద్ధ చవితి
చవితి రా॥ 8–28 వ్యా॥ సా॥ 6–48
వర్జ్యం: రా॥ 2–51 నుంచి 4–39 వరకు

1971 జులై 27 మంగళవారం
శ్రీ విరోధికృతునామ సంవత్సర శ్రావణ శుద్ధ పంచమి
పంచమి. రా॥ 10–50 ఉత్తర: రా॥ 9–42
వర్జ్యం: లేదు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ఇళ్ల కొరత సమస్య

పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలన్నింటిని వేధిస్తున్న ఒక పెద్ద సమస్య ఇళ్ల కొరత. ఎంత సంపన్న దేశమైనప్పటికి ఈ సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించుకోలేకపోతున్నది.

పారిశ్రామిక నాగరికతవల్ల తటస్థిస్తున్న దుష్ఫలితాలలో ఇది ఒకటి. ఇండియా కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న మేరకు ఈ సమస్యను ఎదుర్కోవలసి వస్తున్నది.

పైగా, జనాభా విషయంలో ఇండియాది ప్రపంచంలో రెండవ స్థానం. జన సమ్మర్దం హెచ్చు. అభివృద్ధి చెందిన దేశాలలోకంటె దాని జనాభా హెచ్చు నిష్పత్తిలో పెరుగుతున్నది ఇందువల్ల కూడా గృహాల కొరత ఇండియాలో అతి తీవ్ర సమస్యగా పరిణమిస్తున్నది.

కేంద్ర గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ ఎ. కె. గుజ్రాల్ నిన్న న్యూఢిల్లీలో మాట్లాడుతూ వేసిన ఒక అంచనా ప్రకారం ఇండియాలో గృహ వసతిలేని కుటుంబాలు తొమ్మిది కోట్లు వున్నాయి. అంటే తొమ్మిది కోట్ల గృహాల నిర్మాణం జరగవలసి వుంది. ఇందులో ఎనిమిది కోట్ల గృహాల అవసరం గ్రామీణ ప్రాంతాలలో వున్నది. ఇది సహజమే. ఇండియాలో అత్యధిక శాతం జనాభా నివసిస్తున్నది గ్రామాలలోనే.

ఈ సమస్యను పరిష్కరించడానికి మొత్తం 33 వేల కోట్ల రూపాయల నిధులు అవసరమని ఇటీవల ఒకరు అంచనా వేశారు. ఈ అంకెను తలచుకుంటేనే నిరాశ, నిస్పృహ కలుగుతాయి ఇది ఎన్నటికైనా తీరనున్న సమస్యయేనా అని ఆందోళన కలుగుతుంది.

అయినా, ఈ సమస్యను చేతనైనంత వరకు పరిష్కరించడానికి ప్రయత్నిస్తూ పోవలసిందే. నిస్పృహతో చేతులు ముడుచుకొని కూర్చోవడం ప్రమాదకర పరిణామాలకు దారి తీస్తుంది

గ్రామీణ ప్రాంతాలలో భూమిలేని పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వాలకు నూటికి నూరు పాళ్ళు చొప్పున కేంద్రం సబ్సిడీ ఇవ్వగలదని శ్రీ గుజ్రాల్ ప్రకటించారు ఇది హర్షించవలసిన పథకమే. దీన్ని రాష్ట్రప్రభుత్వాలు సక్రమంగా వినియోగించుకోవలసి వుంది.

గ్రామాలలో ఇళ్లకొరత మిక్కుటంగానే వున్నప్పటికి, పట్టణాలలో, నగరాలలో అది భయంకరమైన ప్రమాణాన్ని అందుకుంటున్నది. గ్రామాలలోకంటె పట్టణాలలో సమ్మర్దం ఎక్కువ: జనసాంద్రత ఎక్కువ ఇందువల్ల మురికిపేటలు వృద్ధి అయి, ప్రజారోగ్యం క్షీణించడానికి కారణ మవుతున్నవి

పట్టణాలలో ప్రతి అయిదుగురిలో ఒకరు మురికిపేటలలో నివసిస్తున్నట్లు శ్రీ గుజ్రాల్ చెబుతున్నారు ఇది న్యూనోక్తిగా కనబడుతుంది. మన భాష్యాన్నే చూస్తే, పట్టణాలకు పట్టణాలే మురికిపేటలుగా తయారవుతున్నవి.

గ్రామాలకు లేని మరొక సమస్య మన పట్టణాలను వేధిస్తున్నది. గ్రామాలలో వ్యవసాయ భూమిపై ఒత్తిడి ఎక్కువౌతున్నకొద్దీ, పట్టణాలు పారిశ్రామికంగా పురోగమిస్తున్న కొద్దీ ప్రత్యామ్నాయ జీవనోపాధికోసం గ్రామాలనుంచి పట్టణాలకు ప్రజలు ఎగబడుతున్నారు. దీనిరీ పట్టణాల జనాభా ఏటేటా పెరిగిపోతున్నది

పట్టణాలలో మురికిపేటల నిర్మూలన కార్యక్రమం ఒకవంక అమలుజరుగుతూనే వున్నది. మరొక ప్రక్కనుంచి కొత్త మురికిపేటలు బయలుదేరుతూనే వున్నాయి.

గ్రామాలనుంచి పట్టణాలకు ప్రజల వలసను అరికట్టడానికి పెద్ద ఎత్తున కృషి జరిగితే గాని ఈ సమస్య పరిష్కారం కాదు. పరిశ్రమలను పట్టణాలలో కేంద్రీకరించడానికి స్వస్తి చెప్పాలి. వాటిని వికేంద్రీకరించాలి. గ్రామ ప్రాంతాలలో వ్యవసాయేతరమైన జీవనోపాధి సౌకర్యాలను—వీలైనంతవరకు వ్యవసాయోత్పత్తులపై ఆధారపడిన పరిశ్రమలను — కల్పించడానికి ప్రయత్నం జరగాలి. అప్పుడు పట్టణాలపై ఒత్తిడి తగ్గుతుంది.

దీర్ఘకాలిక దృష్టితో ఇటువంటి కృషి జరగనంతవరకు మన పట్టణాలలో జనసాంద్రత, గృహాల కొరత తగ్గే అవకాశం లేదు. అది జరగనంతవరకు ఎన్ని వందల కోట్లను ఖర్చుచేసి గృహ నిర్మాణ పథకాలను అమలు చేసినా, సమస్య సమస్యగానే మిగిలిపోతుంది.

బీహార్‌లో వెయ్యి గ్రామాలకు వరద దెబ్బ

30 వేల మందికి నిరాశ్రయం

పాట్నా, జులై 25— బీహార్‌లో పెక్కు నదులకు వరదలు రావడం వల్ల దాదాపు వెయ్యి గ్రామాలు, వెయ్యి చదరపు కిలోమీటర్ల ప్రాంతం వరదలకు గురి అయినట్టు అధికార వార్తలు తెలియచేస్తున్నాయి.

భారీవర్షాలు, వెనుగాలులవల్ల, పెద్ద వరదలు, వాటి ఉపనదులు పొంగిపొర్లి నంటలకు, పశువులకు విపరీతనష్టం వాటిల్లినది. దాదాపు 30 వేలమంది ప్రజలు నిరాశ్రయులైనారు.

గంగా, సోనే, వంనర్ నదులకు విపరీతంగా వరదలు రావడంవల్ల మహాబాద్, పాట్నా జిల్లాలకు ఎక్కువ నష్టం కలిగినది.

పశ్చిమబెంగాల్‌లో

పశ్చిమబెంగాల్‌లో మయూరాక్షి, ద్వారక నదుల గట్లపై గండువడి 250 చదరపు కిలోమీటర్ల ప్రాంతం ఏటి ముంగిగిపోయినదని, మిగతా జిల్లాలలో పరిస్థితిలో మార్పులేదని కలకత్తాలో పశ్చిమబెంగాల్ సెక్రటేరియట్‌కు వార్తలు అందాయి.

మయూరాక్షి, ద్వారక నదుల నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతున్నది.

హుగ్లీ, హౌరా జిల్లాలో 5100 చదరపు కిలోమీటర్ల ప్రాంతం ఇప్పటికి నీట మునిగి వుంది.

పంటలకు, ఆస్తులకు నివారితమైన నష్టం సంభవించినట్లు అధికార ప్రతినిధి చెప్పారు.

ఉత్తరప్రదేశ్‌లో

గత మూడు రోజులుగా భారీ వర్షాలు పడడంవల్ల ఉత్తరప్రదేశ్‌లో నీ బుందేల్‌ఖండ్ ప్రాంతంలో మామూలు పౌర జీవనానికి అంతరాయం కలిగినట్టు ఇక్కడకు వార్తలు చేరాయి.

ఆ ప్రాంతంలో బెట్వా, యమునా నదులకు వరదలు వచ్చాయి.

ఒరిస్సాలో వైతరిణీ నదికి గండ్లు

ఒరిస్సాలోని బాలసోర్ జిల్లాలో వైతరిణీ నదికి గండ్లు పడినట్లు భువనేశ్వర్‌కు వార్తలు అందాయి.

హైదరాబాద్ అభివృద్ధి సంస్థ ప్రతిపాదన

ప్రభుత్వం పరిశీలనలో కలదని అసెంబ్లీలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, జులై 25— ఢిల్లీ అభివృద్ధిసంస్థ పద్ధతులలోను హైదరాబాదు అభివృద్ధి సంస్థను నెలకొల్పే ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో వుంది.

ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న అసెంబ్లీలో చెబుతూ కొంతమంది సభ్యులు నూచించినట్లు జంటనగరాలకు ప్రత్యేకంగా అభివృద్ధి సంస్థ అవసరంలేదని చెప్పారు

హైదరాబాద్ అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన త్వరలో ఒకరూపం తీసుకొనగలదని ఆయన అన్నారు.

దొంగ డాలర్ నోట్ల కేసు: ఆల్వేలో ఒకని అరెస్టు

కొచ్చిన్, జులై 25 — తమిళనాడులో నమోదు చేసిన 20 డాల్లర్ దొంగనోట్ల ముద్రణకేసు సందర్భంలో ఆల్వేలో ఒక ప్రింటింగ్ ప్రెస్‌ను స్వాధీనం చేసికొని, దాని యజమాని శేఖరన్‌ను నిన్న పోలీసులు అరెస్టు చేశారు.

శేఖరన్‌ను అల్వి సబ్-డివిజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా కస్టడీలో వుంచాలని కోర్టు ఆదేశించింది.

స్థానిక పోలీసుల సహాయంతో తమిళనాడు పోలీసులు అస్తి ఉప్పును, అరెస్టును నిర్వహించారు.

వాకాడులోని అనధికార విశ్వవిద్యాలయం

ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరుజిల్లాలో ఒకప్పుడు అనామక గ్రామంగావున్నప్రాంతం రెండు దశాబ్దాంకాలంలో ఒక విద్యాకేంద్రంగా రూపొందింది. ఇదంతా నిస్వార్థ నిజాయితీపరుడైన ఒకే ఒకవ్యక్తి కృషి ఫలితం.

బంగాళాఖాతానికిఅయిదుమైళ్ళదూరంలోస్వర్ణముఖి నదీ తీరానగల వాకాడులో ఈ శతాబ్దం ప్రారంభంలో ఒకప్రాథమిక పాఠశాల మాత్రమే వున్నది. ఈనాడు అక్కడ ఎదమూడు విద్యాసంస్థలు వెలశాయి. ఒక గ్రామీణ విశ్వవిద్యాలయానికి కావలసిన హంగులన్నీ అక్కడ వున్నాయి. కిండర్ గార్టన్ దశనుంచి డిగ్రీకాలేజీ వరకు ఇక్కడ వున్నాయి. ఈ విద్యాసంస్థలు అయిదువందల ఎకరాల స్థలంలో వున్నాయి. నాలుగువేలమంది పేద విద్యార్థులు ఇక్కడి చదువుకుంటున్నారు. ఈ సంస్థలను "పద్మశ్రీ" నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి స్థాపించిన హరిజన విద్యార్థి ఉద్ధరణ సంఘం నిర్వహిస్తున్నది. ఐతే దీని ఆధ్వర్యాన గల ఎదమూడు హాస్టల్సులో 3 400 మంది విద్యార్థులు వుంటున్నారు.

హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘం 34వ వార్షికోత్సవాలు ఇటీవల అత్యంత వైభవంగా జరిగాయి. ఈసంస్థ పథకాలలో ఒక వైద్యశిక్షణాలయం, వ్యవసాయ పారిజెక్నిక్ విద్యాసంస్థ, లలిత కళావిద్యాలయం స్థావనకార్యక్రమాలు మిగిలివున్నవి ఇవికూడా ప్రారంభమైనప్పుడు 300ఎకరాలస్థలంలోగల ఈ విద్యాసంస్థల భవనాలతో "విద్యానగర్" అనేపేరు సార్థకమవుతుంది. అప్పుడు శ్రీ బాలకృష్ణారెడ్డి మధుర స్వప్నాలకు, ఆయన జీవిత లక్ష్యాలకు రూపకల్పన జరుగుతుంది.

శ్రీ బాలకృష్ణారెడ్డికి బాల్యంలో అయిదవతరగతి మించదడువుకొనడానికిఅవకాశాలుఅందలేదు.ఆరోజు



"పద్మశ్రీ" నేదురుమిల్లి బాలకృష్ణారెడ్డి

లలో ఆయనస్వగ్రామంలోహయ్యర్ ఎలిమెంటరీస్కూలు లేకపోవడం ఇందుకు ముఖ్యకారణం. ఇది 1920 వ సంవత్సరంనాటి మాట. శ్రీ రెడ్డిని పై చదువులకు బస్తీకి పంపడానికి ఆయన తల్లిదండ్రులకు తగినంత ఆర్థిక స్థోమత లేకపోవడం రెండవ కారణం. ఉన్నత విద్యను అభ్యసించాలన్న ఆసక్తి ఎంత వున్నప్పటికి ప్రతికూల పరిస్థితుల ప్రభావంవల్ల ఆయన ఆశలు ఫలించలేదు. ఆ కారణాన ఆయన విరాగి విస్పృహకు లోనయ్యారు. కాని విద్యాభ్యాసాంగాలు కొనసాగించడానికి ఎదురైన ఇబ్బందులు, సమస్యలు తన ముందుతరాలవారికి లేకుండా చేయాలన్నదే శ్రీ రెడ్డి లక్ష్యం. చదువుకోవాలన్న ఆసక్తి కలిగినవారికి ఇతోధికంగా తోడ్పడాలన్నది ఆయన ఆశయం. 1937 వ సంవత్సరంలో అంటే తన 22 వపట ఆయన తన జీవితలక్ష్యాలను సాధించుకోడానికి ఈ సంస్థను ఏర్పాటు చేశారు.

ఆయన మానవసేవే మాధవసేవ అన్న దృష్టితో గ్రామంలో ఒక నైట్ స్కూలు నెలకొల్పారు. అప్పుడే హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘాన్ని స్థాపించడం జరిగింది. ఈ సంఘం ఆధ్వర్యాన రాత్రిపాఠశాలను నిర్వహించారు. ఒక హరిజన విద్యార్థితో ప్రారంభమైన ఈ పాఠశాలను శ్రీ రెడ్డి నిర్వహించారు. ఆయన ఎన్నడు వెనుకకు తిరిగి చూడలేదు. ఆయనది ఎప్పుడూ ముందుచూపే. హరిజన విద్యార్థి ఉద్ధారకసంఘం క్రమేణా శిక్షణ పొందుకొని పటుత్వముతో వేళ్ళు పాతుకొనిపోయింది. తన ఆశ్రయంలోకి వచ్చిన ఎందరో పేదవిద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది చరితార్థమైనది

పటు వృక్షంగా విలసిలే స్థాయిని అందుకొన్న ఈ సంస్థ ఆధ్వర్యాన పెక్కు విద్యాసంస్థలు ఉద్భవించినవి, శ్రీ బాలకృష్ణారెడ్డి ఈ కార్యక్రమం నిర్వహణకు అవసరమయ్యే ద్రవ్యాన్ని సమకూర్చడానికి ఎంతో శ్రమపడ్డారు. ఆయన పొదుపవడ్డనుంచి ఎంత చిన్న మొత్తమైనా విరాళంగా స్వీకరించడానికి వెనుకాడలేదు.

ప్రజలు అభిమానంతో శక్తికొలది ఇచ్చే మొత్తాలను వంతోవంతో స్వీకరించిన సందర్భాలు లేకపోలేదు. నాలుగు దశాబ్దాలక్రితం ఆయన సంస్థ కోసం విరాళాలు సేకరించడానికి ఊరూరా తిరగడమేకాక అప్పులుకూడా చేశారు. అప్పులు తిరిగి తీర్చుతానన్న గడువులో ఆయన వాటిని తిరిగి ఇవ్వలేని పరిస్థితినికూడా ఎదుర్కొన్నారు. ఇంత జరిగినా ఆయనలోవుండే మనోబలం ఆయనను ప్రేరేపించి కర్తవ్యోన్ముఖుని చేసింది. శ్రీ రెడ్డి ఇప్పుడు హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘానికి 20 లక్షల రూపాయలు విలువచేసే స్వంత ఆస్తులను సమకూర్చారు.

ఆయన చేసిన ఈ అవిరళకృషి రాజకీయ నాయకులు తీర్చ వడడానికి, వనరులనాదులు కోవగించుకోడానికి కారణమైంది.

శ్రీ రెడ్డి హరిజన బాలబాలికలకు విద్యాసౌకర్యాలు కల్పించడానికే ఈ సంఘాన్ని మొదట ప్రారంభించినప్పటికి సంస్థద్వారా పేదవర్గాలకు చెందినవారి పిల్లలకు కూడా ప్రయోజనం చేకూరడానికి దానిని విస్తృత ప్రాతిపదికపై నిర్వహించడానికి వలసిన ఏర్పాట్లు చేశారు. ఆయన ఈ ఏర్పాట్లు చేయడంలో ఆయన వ్యక్తిగతంనుంచి వచ్చే వత్తిడులను గ్రామప్రజలు, పరిసరగ్రామాల ప్రజల వ్యతిరేకతను కూడా భరించవలసివచ్చింది. అయితే ఆయనకు ఆయన తల్లి అండగా నిలవడంవల్ల ఈ బృహత్తర కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించగలిగారు. వాకాడు గ్రామంలో ఏర్పాటైన ఈ హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘం ఆధ్వర్యాన కొనసాగుతున్న విద్యాసంస్థలలో అన్ని కులాలకు, మతాలకు చెందిన పేద బాలబాలికలు చదువుకొంటున్నారు.

వాకాడు విద్యా సంస్థలలో ఒకసారి చేరిన విద్యార్థులు తమ కులం, మతాలను విస్మరించి తామంతా ఏకకుటుంబీకుల మన్న భావాన్ని అలవర్చుకుంటారు. వాకాడు గ్రామంలోని ఈ విద్యా సంస్థలలోని విద్యార్థుల తీరుతెన్నులను తీక్షించినవారికి ఇక్కడి వారు ఒక కొత్త సమాజానికి చెందినవారన్న భావం కలుగుతుంది. కుల, మత రహితమైన బాలల ప్రపంచంఇక్కడ గోచరిస్తుంది. ఈప్రపంచంఆశ్రమంలోకి వచ్చిన బాలలకు క్రమశిక్షణ, మంచి కట్టుబాట్లు అలవడినట్లు పొడకడుతుంది. వేల సంఖ్యలో వున్న విద్యార్థిని, విద్యార్థులు ప్రాతఃకాల ప్రార్థనంకోసం బారులు తీరి నడిచి వెళ్ళడం చూచువారికు కన్నుల పండుగే చేస్తుందనడంలో అతిశయోక్తి ఏమీలేదు.

హాస్టలులో భోజనాలు చేస్తున్న విద్యార్థులు

"ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి

వేలాది బాలబాలు క్రమశిక్షణలోను, కట్టుబాటులోను వుండేటట్టు చూడడం ఒక వ్యక్తివల్ల కాగల పనికాదు ఈ బాలబాలికలందరు 10 సంవత్సరాల వయసు గల పిల్లలు. శ్రీ బాల కృష్ణారెడ్డి వీరందరి మనసులను ఆకట్టుకొని వారిని సవ్యవంతుల విద్యావంతులుగా రూపొందిస్తున్నారు.

పేదాదికృషాన్ని అలవరచుకున్న మహిళలు సహకార్యకర్తల సహాయ సహకారాలతో ఆయన తన శక్తి వ్యాప్తి మానవసేవే మాధవసేవ అన్న సత్సంకల్పంతో నిష్కామకర్మయోగిగా నిర్వహిస్తున్నారు. ఆయన మంచికోసం కృషిని కొనసాగిస్తానన్న అనుంతిత ధీర్వసంతో వున్నారు.

వాకాడు హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘానికి ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వంనుంచి వివిధ రకాల గ్రాంటులు లభిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం, క్రైస్తవ సేవాసంస్థలు హిచ్చుగా ఆర్థిక సహాయం చేస్తున్నాయి. సంఘం వివిధ కార్యక్రమాల నిర్వహణకు, సంస్థల నిర్వహణకు ఏటా 20 లక్షల రూపాయలకు పైగా అప్పు పెడుతున్నది. శ్రీ రెడ్డి వ్యవసాయి నిపుణులు. ప్రస్తుతం ఆయన హాస్టల్ విద్యార్థులకు కూరలనీ, ఆహార ధాన్యాలనీ, కాయగూరలను పండించి ఇస్తున్నారు.

హాస్టళ్ళలో వుండే విద్యార్థులకు స్వల్ప ఖర్చుతో పుష్కలమైన ఆహారాన్ని ఈఏడుగా సమకూర్చుతున్నారు. శ్రీ బాలకృష్ణారెడ్డి సేవా నిరతికి గుర్తింపుగా కేంద్రప్రభుత్వం ఆయనకు 1967 లో పద్మశ్రీ అవార్డును ఇచ్చి సత్కరించింది

హరిజన విద్యార్థి ఉద్ధారకసంఘం అధ్వర్యాన మూడు ఎలిమెంటరీ స్కూళ్ళు, రెండు హైస్కూళ్లు, ఒక డిగ్రీ కాలేజి, ఒక ప్రాథమికశాల: టేనిక్ ట్రెయినింగు స్కూలు, ప్రీ వొకేషనల్ ట్రెయినింగ్ సెంటరీ, నర్సరీ స్కూలు నిడుస్తున్నాయి.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వీసీ కేట్ సభ్యుడు శ్రీ ఎన్. జనార్దనరెడ్డి సంఘానికి కార్యదర్శిగావుండి సంస్థ వ్యవహారాలను చూస్తున్నారు. శ్రీ జనార్దనరెడ్డి తన జీవితాన్ని మానవసేవకు అంకితం చేసిన వ్యక్తిగాను, సంస్థ మూలస్తంభాలలో ఒకరుగాను వుండడంవలనే వాకాడు హరిజన విద్యార్థి ఉద్ధారకసంఘం, దాని ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివిధ విద్యాసంస్థల కీర్తి ప్రతిష్ఠలు మూడుపూవులు, ఆరు కాయలుగా భాసిస్తున్నవి

బెంగుళూరులో కన్నడ ఆందోళనకారుల అరెస్టు

బెంగుళూరు, జులై 25— కావేరి నదీ జలాల సమస్యపై తమిళనాడు ప్రభుత్వపై అరికి నిరసనగా ముద్రాసునుంచి వస్తున్న బస్సుపై ఎక్స్‌ప్రెస్‌ను నిరోధించడానికి ప్రయత్నించిన సందర్భంలో నే దిక్కున రైల్వేస్టేషన్ సమీపాన దాదాపు నలభై మంది కన్నడ ఆందోళనకారులను పోలీసులు అరెస్టుచేశారు.

జాతీయం చేసిన బ్యాంకులబుణాలు

పారిశ్రామిక, వాణిజ్య సంస్థలకు తగినట్టు వచ్చిన ఫిర్యాదులు కస్టోడియన్స్‌చే ఖండన

న్యూఢిల్లి, జులై 25—

జాతీయంచేసిన బ్యాంకుల నిధులను తమకు సష్టం కలిగినప్పటికీ వ్యవసాయం. స్వయగా ఉపాధి కల్పించుకొనేవారికి, సమాజంలో బలహీనవర్గాలకు మళ్ళించుతున్నట్లు పారిశ్రామికులు చేస్తున్న ఫిర్యాదులతో కస్టోడియన్స్ ఏకీభవించలేదు.

యు. ఎస్. ఐ. వార్తా సంస్థ ప్రశ్నావళికి సమాధాన మిస్తూ, 1969 జులై 19 వ తేదీన బ్యాంకులను జాతీయం చేసినప్పటినుంచి పారిశ్రామిక, వ్యాపార సంస్థలనుంచి వచ్చిన నిధులను వ్యవసాయం, తదితర రంగాలకు మళ్ళించడం జరగలేదని కస్టోడియన్స్ స్పష్టంచేశారు.

వ్యవసాయ రంగానికి, స్వయం ఉపాధి కల్పనకు, సమాజంలో బలహీనవర్గాలకు ఇచ్చి సహాయాన్ని కొత్త డిపాజిట్లనుంచి ఇస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

బ్యాంకులు జాతీయమైనప్పటినుంచి బాధార్హ ఎట్ల బ్యాంకుల ఉద్యోగులు తగు శ్రద్ధ చూపడంలేదని, బుణాలు ఇవ్వడంలేదని వచ్చిన అరోపణలను గురించి యు. ఎస్. ఐ వార్తా సంస్థ కస్టోడియన్స్‌ను ప్రశ్నించింది. ఉద్యోగుల కోర్కెలపై బ్యాంకుల జాతీయకరణ ప్రభావం గురించి కూడా ప్రశ్నించారు.

ఈ ప్రశ్నావళికి కస్టోడియన్స్ ఈ కింది సమాధానాలు చెప్పారు:

యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కస్టోడియన్ శ్రీ బి. కె. దత్తా: "ఎవరికీ బుణాన్ని తిరస్కరించడం లేదు. బాధార్హులకు బ్యాంకుల సేవ తగ్గినట్టు మేము భావించడంలేదు.

"బ్యాంకుల జాతీయకరణకు, ఉద్యోగం కోర్కెలకు ఎట్టి సంబంధం లేదు. బ్యాంకుల నిర్వహణ వ్యయం బాగా పెరగడానికి కారణం పేరాలు పెరగడం. నిధ్యంచిన పెంచడం."

యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ కస్టోడియన్ శ్రీ ఆర్. డి. షా:

"నిధు లను మళ్ళించలేదు. ప్రాధాన్యతగల సంస్థలకు కొత్త డిపాజిట్ల నుంచి బుణాలు మంజూరు చేస్తున్నాము అందువల్ల పారిశ్రామిక, వాణిజ్య సంస్థల ఉత్పత్తి దెబ్బతినలేదు."

అలహాబాద్ బ్యాంకి కస్టోడియన్ శ్రీ బి. కె. ముఖర్జీ: వనరులను మళ్ళించలేదు. తక్కువ ప్రాధాన్యం గల రంగాల నుంచి అధిక ప్రాధాన్యం గల రంగాలకు నిధులను మళ్ళించడం అనివార్యం. వాంఛనీయం కూడా. లఘు పరిశ్రమలకు సహాయం చేయడానికి పనుల కొరత అవరోధం కాదు."

సెంట్రల్‌బ్యాంకిఆఫ్ ఇండియా కస్టోడియన్ శ్రీ బి. ఎస్. అదార్కర్.

"వాణిజ్య పారిశ్రామిక రంగాలను నిషిద్ధపరచి సమాజంలో బలహీన వర్గాలకు బుణాలు ఇవ్వడంకొరకు డిపాజిట్లు పెరిగినందువల్ల ఉభయుల అవసరాలను చూస్తున్నాము. ఉదాహరణకు పత్తికొర పరిశ్రమకు గతదినసుదాకంటె ఈ ఏడాది మాబ్యాంకి ఎక్కువబుణ సహాయం చేసింది."

కెనరా బ్యాంకి కస్టోడియన్ శ్రీ కె. పి. జె. ప్రభు: "ప్రాధాన్యంగల రంగాలకిబుణ సహాయం క్రమక్రమేణా పెరుగుతున్నది. అయితే, ఇది ఇతర రంగాలను నష్టపరచకూడదు"

బ్యాంక్ ఆఫ్ బరోడా కస్టోడియన్ శ్రీ ఎం. జి. పరీఖ్:

"ఎంతో కొంత నిధుల మళ్ళింపు తప్పదు, అయితే, వాణిజ్య పారిశ్రామిక సంస్థల అవసరాలు ఎప్పుడూ మా దృష్టిలో వుంటాయి. బ్యాంకులకు జాతీయం చేసిన తరువాత వర్తమాన వ్యయం నూటికి 15 పంతులు పెరిగింది.

యూనియన్ బ్యాంకి ఆఫ్ ఇండియా కస్టోడియన్ శ్రీ ఏ. ఎస్. గుప్తా:

"బాంకులు పారిశ్రామికులు, వ్యాపారుల అవసరాలను తీర్చగలుగుతున్నాయి. దీనికి కారణం డిపాజిట్లు పెరగడం, ఉద్యోగుల కోర్కెలపై బ్యాంకులజాతీయకరణ ప్రభావం ఏమీలేదు.

దీనా బ్యాంకి కస్టోడియన్ శ్రీ ఆర్. ఎ అలీ మహమ్మద్: "నిధుల కొరత కారణంగా ఏ పరిశ్రమకు, వాణిజ్య పరిశ్రమకు బ్యాంకులు బుణాలు నిలవుంచలేదు.'

ఇండియన్ ఓవరీస్ బ్యాంకి కస్టోడియన్:

"మేము అందరి అవసరాలను తీర్చగలుగుతున్నాము. ఉద్యోగుల వేతనాల బిల్లు నూటికి 26 పంతులు పెరిగింది. అయినా, ఇప్పటికీ మాకు లాభాలు వస్తున్నాయి. ప్రభుత్వసంస్థలుబాధాదాయలుగనిగా సేవచేయరని ముందుగా ఏర్పరచుకొన్న అభిప్రాయంతోనే బ్యాంకులు బాధాదాయలకు సరిగా సేవచేయడంలేదన్న ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి మా బ్యాంకికి పంపబడినంత వరకు ఈ ఫిర్యాదులు వాస్తవం కాదు."

బ్యాంకి ఆఫ్ ఇండియా:

"ఖచ్చితంగా చెప్పాలంటే సంప్రదాయంగా బుణాలు తీసుకొంటున్న రంగాలకు బుణాలు పెరిగాయి. మొత్తం 69 కోట్ల డిపాజిట్లలో 36 శాతం ప్రాధాన్యంగలరంగాలకు, 64 శాతంసంప్రదాయసిద్ధంగా వస్తున్న వ్యాపారులకు పెడుతున్నది.

దక్షిణ మధ్య రైల్వే తయారు చేసిన ట్రాక్ కారు

శ్రీ బ్రహ్మానందరెడ్డిచే విడుదల

హైదరాబాద్, జులై 25— దక్షిణ మధ్య రైల్వే తొమ్మిదో లక్షం ఖర్చుతో తయారు చేసిన ట్రాక్ రికార్డింగ్ కారును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న విడుదల చేశారు. ఇండియాలో తయారైన మొదటి ట్రాక్ కారు ఇది.

రైలుమార్గంలో ఉన్న లోపాలను ఈ ట్రాక్ కారు గమనిస్తుంది. ఇది నెలకుదాదాపు మూడువేల మీటర్ల రైలుమార్గాన్ని తనిఖీ చేయగలదు.

ఈ కారు రైళ్ళవేగాని పెంచడానికి భద్రతకు తోడ్పడగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆశాభావాన్ని వ్యక్తిపరచారు.

కంబోడియా పోరాటంలో నహాలు: నరోదమ్ సిహానౌక్ అనుకూల వార్తా సంస్థ ప్రకటన

టోక్యో, జులై 25— 1940 అక్టోబర్ నుంచి 1971 జూన్ వరకు కంబోడియాలో కమ్యూనిస్టు సేనలు 75 వేలమంది శత్రువులను చంపినట్లు లేదా గాయపరచడమో స్వాధీనం చేసుకొనడమో జరిగినదని ఎదీ ప్యక్షుడైన కంబోడియా అధినేత నిహానౌక్ అనుకూల సమాచార సంస్థ తెలియచేసింది.

కొత్త ఇంగ్లీషు పుస్తకం

మన ప్రణాళికల వైఫల్యం

మన పంచవర్ష ప్రణాళికలు పూర్తిగా విజయవంతం కాలేకపోయాయి. తత్ఫలితంగా మన ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలు మధ్య, దేశంలోని వివిధ రాష్ట్రాలమధ్య, రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాలమధ్య అభివృద్ధిలో హెచ్చుతగులు ప్రబలమైనాయి.

ఇందుకు ఒక ముఖ్యకారణం వివిధ సమస్యలను గురించి లోతుగా పరిశీలన జరపకపోవడమే. ఈ విషయాన్ని శ్రీ ఆర్. ఎస్. తివారీ తన కొత్త గ్రంథంలో చక్కగా వివరించారు. అదే సమయంలో ఆయన వివిధ సమస్యల పరిష్కారానికి ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని సూచిస్తున్నారు. దాన్ని ప్రత్యేకించి ఉత్తర ప్రదేశ్‌కు అన్వయిస్తూ వ్యవసాయాభివృద్ధికి, జనాభా పెరుగుదలకు సంబంధించిన సమస్యలను కూడా విశేషంగా పరిశీలించారు.

డాక్టర్ తివారీ రూపొందించిన కార్యక్రమం మంచి చెడులను నిర్ణయించడానికి ఈసమీక్షకుడు సమర్థుడు కాడు. కాని, ఆయన పరిశీలనా పరిశీలనలు మన మంత్రులు, ప్రణాళికా రచయితలు అధికారులు, శ్రద్ధగా గమనించవలసినట్టివి మాత్రం చెప్పాలి

Agricultural Development and Population Growth by R. N. Tewari. Sultan Chand & Sons, 4798/23, Daryaganj, Delhi Rs. 25/-

జవహర్ వాక్కు

గూడూరు చెరువు దుస్థితి

కరీంనగరంజిలా మంథిన తాలూకా, గూడూరు చెరువు ప్రస్తుతం రక్షిత కొండార్ల స్వాధీనంలో వున్నది. దాని క్రింద మూడు వందల ఎకరాల ఆయకట్టును, దాదాపు 150 మంది హరిజన, తదితర వెనుకబడిన కులాలకు చెందిన పేద రైతులు సేద్యం చేసికొంటున్నారు.

ఈ చెరువుకు ఏకైక జలాధారమయిన వాగు చాలా పెద్దదిగా వుండడంచేత దాని ప్రవాహానికి, నీటి ఉరవడికి తట్టుకోలేక చెరువు అనేక తడవలు గండ్లు పడిపోవడం, తరువాత ప్రభుత్వంవారు గండ్లను పూడ్చించడం జరిగినది. 18 సంవత్సరాలక్రితం విపరీతంగా వర్షాలు కురిసినప్పుడు చెరువుకు పెక్కు గండులపడినాయి అప్పుడు ప్రభుత్వంవారు గండ్లను పూడ్చించారు. కాని, నీటి ఆధారమయిన వాగును చెరువులోకి రాకుండా ప్రక్కకు మరిల్చారు.

అప్పటినుంచి చెరువుకు నీటి ఆధారమైన వాగులేక పెట్టిందు నెలవరకు కూడా నిండుకుండా వుండున్నది. రైతులు వ్యయ ప్రయాసలకు ఓర్చి శాశ్వతంగా ప్రక్కకు మళ్ళించిన వాగుకు మట్టికట్ట (మాటు) వేసుకొంటూ చెరువులోక

పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితి విధింపు

ఆర్థిక వ్యత్యాసాల నిర్మూలనకేనని గృహ నిర్మాణశాఖ స్టేట్ మంత్రి గుజ్రాల్ వివరణ

న్యూఢిల్లీ, జులై 24—

పట్టణ ప్రాంతాలలో పెరుగుతున్న వ్యత్యాసాలను నిరోధించడమే పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితి విధింపు నిర్ణయం లక్ష్యమని కేంద్ర వర్క్స్, గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ పేర్కొన్నారు.

గృహ నిర్మాణం, మురికివాడల నిర్మూలన కార్యక్రమంపై జాతీయ గోష్ఠిని ప్రారంభిస్తూ పెద్దవారాల చట్టం అనుబంధ చట్టరూపంలో నిర్మించే ముఖ్యమైన దర్యాప్తు గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

సిగరెట్లకు వలసపోయే వస్తువు దీనిపట్ల అంగ్ముఖం పెరుగుతుందని ఆయన అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో భూములు లేని పేదవారికి ఇళ్ళస్థలాలను ఇచ్చేవిషయం రాష్ట్ర ప్రభుత్వాలకు నూటికి నూరుపాళ్ళు సబ్సిడీ ఇచ్చే ఏర్పాటును గురించి కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన చెప్పారు.

మురికివాడల నిర్మూలనకు రాష్ట్ర హౌసింగ్ బోర్డులకు ఆర్థిక సహాయం కల్పించే విషయం గృహ నిర్మాణ, పట్టణ అభివృద్ధి కార్పొరేషన్ ఇటీవల ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. జాతీయ హౌసింగ్ విధానం అవసరమని ఆయన పేర్కొన్నారు.

గృహ నిర్మాణ కార్యక్రమాలకు అధిక తర ప్రాముఖ్య మివ్వాలని ఆయన అన్నారు. ఈ గోష్ఠిని రాజ్యాంగ పార్లమెంటరీ అధ్యయన సంస్థ ఏర్పాటు చేసింది.

దేశంలో తొమ్మిది కోట్ల కుటుంబాలకు ఇళ్ళులేవని, ఇప్పుడున్న ఇళ్ళలో 70 శాతం ఇళ్ళకు స్నానాల గదులు, లేవెటరీస్ లేవని అంచనాలవల్ల తెలుస్తున్నదని ఆయన అన్నారు.

పెద్ద నగరాలలో ప్రతి అయిదుగురిలో ఒకరు మురికివాడలలో వుంటున్నారని ఆయన అన్నారు.

ఇళ్ళ సమస్యను సరిగా పరిష్కరించడం కంటా పోవడం పాడించడం కుదరదని శ్రీ గుజ్రాల్ అన్నారు.

సహకార గృహ నిర్మాణ సంఘాలను గురించి ఆయన వివరించారు.

హరిజన ఖైదీలతో పాకీ పనులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 24— జైళ్ళలో హరిజన ఖైదీలతో పాకీపనులు మరణం చేయిస్తున్నారని శాసనమండలిలో శ్రీ గుంటూరు దానయ్య మంత్రి శ్రీ అనగాని భగవంతరావు దృష్టికి తేగా మంత్రి ఆశ్చర్యం ప్రకటించారు.

ఒకవేళ అటువంటి పద్ధతి అనుసరిస్తున్న ఎక్కడో వెంటనే మార్చివేయగలనని ఆయన సభకు హామీనిచ్చారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ వై. వి. కృష్ణరావు వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ, రాజమండ్రి సెంట్రల్ జైలులో సెప్టిక్ లేవెటరీస్ ఏర్పాటు చేసే ప్రతిపాదన వున్నదని తెలియజేశారు.

వికలాంగులైన రేవు కార్మికులకు ఉపాధి

ఇంటర్ పోరు సంప్రతింపుల సంఘం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, జులై 24— ఓడరేవులో ఎడిచేసే కార్మికులకు ప్రమాదం సంభవించి అంగవైకల్యం పొందిన కార్మికులను వారికి తగిన బాధ్యతలో చేర్చుకొనాలని "ఇంటర్ పోర్టు" సంప్రతింపుల సంఘం నిశ్చయించింది.

ఈ సంఘం సమావేశం రెండు రోజులు పాటు జరిగి నిన్న ముగిసింది.

శ్రీజాపుహ మృతిపట్ల పశ్చాత్తాప యువక సంఘం సంతాపం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 25— నిన్న యోగ కవి ఎత్రవర్తి శ్రీ గుర్రం జాషువా మృతి పట్ల నేడు పశ్చాత్తాపతి యువక సంఘం తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

ఈ అత్యవసర సమావేశానికి సంఘ అధ్యక్షుడు శ్రీ వి. హెచ్. వి. రామకృష్ణరావు అధ్యక్షత వహించారు.

తొలుత మహాకవి ఆత్మశాంతికై రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు.

కవిరత్న, జాషువా మహాకవి స్వజాతీయుడు కావటం, తెలుగు సాహితీసీమలో అమోఘ పరిమళ భరితమైనవి ఈ మహాకవి వెలువరించిన వారిని గురించి, అస్పృశ్యుల గురించి రచించిన ఇతడికలు అజీమమైనవని, వీరి స్వర్గానికి తెలుగు వాఙ్మయానికి తీరలేనంత అని ఒక తీర్మానం చేశారు.

వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

పీకింగ్‌తో సహా అన్నిదేశాలతో దౌత్యసంబంధాలు

పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ విల్లీబ్రాంట్ ప్రకటన

బాన్, జులై 24— చైనాతో సహా అన్ని దేశాలతో దౌత్య సంబంధాలు నెలకొల్పుకొనడానికి తమదేశం సిద్ధంగా వున్నదని పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ విల్లీ బ్రాంట్ నిన్న ఇక్కడ చెప్పాడు.

పీకింగ్‌తో చర్చలు జరిపాలని బాన్ సంకల్పిస్తున్నదా? అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ, చైనా ప్రభుత్వంతో పశ్చిమ జర్మనీ ఎప్పుడూ శత్రుభావంతో లేదని బ్రాంట్ చెప్పాడు.

పీకింగ్‌తో చర్చలు జరిపాలన్న ప్రతిపాదనను త్రోసివుచ్చబోమని అయితే అమెరికా అడుగుజాడలలో వెళ్ళవలసిన అవసరం లేదని సంతృప్తి హాల్స్టీన్ మాట చదువుతూ బ్రాంట్ ఎత్తిచూపాడు.

బర్లిన్ సమస్యపై రష్యా అధ్యక్షుడు మర్యాద వచ్చే అంశాల కొలంగాటికి అంగీకారం కుదిరినట్లన్న అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చాడు.

సమాజంలో వెనుకబడని వర్గం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 24— సమాజంలో మన "సంప్రదాయం" తప్ప మిగిలిన వర్గాలన్ని వెనుకబడిన వర్గాలేనని జనసంఘం నాయకుడు శ్రీ వి. సూర్యప్రకాశరెడ్డి వ్యాఖ్యానించారు.

శాసనమండలిలో అనుమతి తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొంటూ సమాజంలో అన్ని వెనుకబడిన వర్గాలు వున్నాయని, దాగువడిన వర్గం తన దృష్టిలో "మంత్రివర్గం ఒక్కటే" కనిపిస్తున్నదని ఆయన వ్యాఖ్యానించారు.

శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రంలో ఉద్యోగ అవకాశాలు

నెల్లూరుజిల్లావారికి కల్పించాలని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, జులై 25— శ్రీహరికోటలోని రాకెట్ ప్రయోగ కేంద్రంలోని ఉద్యోగాలలో నెల్లూరుజిల్లావారిని నియమించకుండా వాటిని ఇతర ప్రాంతాలవారికి ఇవ్వజూపుతుండటం పట్ల అసంతృప్తిని ప్రకటిస్తూ ఈ నెల 21 న ఇక్కడ జరిగిన సభలో ఒకతీర్మానం చేశారు.

నెల్లూరుజిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఈనెల 21 న ఇక్కడ సెంట్రల్ కోపరేటివ్ బ్యాంకు హాలులో జరిగిన సభకు పట్టణ మునిసిపల్ కౌన్సిలర్ చైర్మన్ శ్రీ అనం వెంకటరెడ్డి అధ్యక్షత వహిస్తూ గత పది సంవత్సరాలలో ప్రభుత్వం నెల్లూరు జిల్లాలో అనేక విధాలుగా ఉపేక్షణం జరిగిందన్నారు. పోమూరి ప్రాజెక్టు లాంటి జరిగేదున్ ప్రాజెక్టుల నిర్మాణ విషయంలో తరతరిగిన సమస్యలను ఆయన వివరించారు.

నెల్లూరు జిల్లాలోని వెనుకబడిన తాలూకాల పరిస్థితి రాయలసీమ జిల్లాల స్థితిగతులకు ఎంతమాత్రం తీసిపోదని ఆయనన్నారు. ఉద్యోగాలు ఇచ్చే విషయంలోనూ నెల్లూరు జిల్లావారి ప్రయోజనాలను గమనించడం లేదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

తొలుత కాంగ్రెస్ పోషకుడు పోరం కదిస్వామి శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ శ్రీహరికోటలోని రాకెట్ ప్రయోగ కేంద్రంలోని చిన్న ఉద్యోగాలను కూడ ఇతర రాష్ట్రాలవారు వచ్చి వారిని పిలుచుకుపోవటం జరిగిందన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చినప్పటికి ఇంతవరకు ఆలోచిస్తే ప్రయోజనం అంటి రాలేదని ఆయన అన్నారు.

నెల్లూరు మేయర్ ఎడిటర్ శ్రీ ఇస్మాయిల్ శ్రీయుతులు ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం (నగరపాలక) గోవిందరెడ్డి పిచ్చి రెడ్డి సుధాకరరెడ్డి వెంకటరెడ్డి, దయాకరరెడ్డి ప్రసంగిస్తూ శ్రీహరికోటలోనే రాకెట్ ప్రయోగ కేంద్రం ప్రాంతంలోని ఉద్యోగాలను ఇతరులైనా నెల్లూరు జిల్లా వారిని నియమించేటట్టు చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం ప్రాజెక్టులో ఉపాధికల్పన విషయంలో నెల్లూరుజిల్లా వారికి ప్రాధాన్యం ఇవ్వాలని తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు. ప్రాంతీయ రూల్స్ ఉల్లంఘనకు పాల్పడ్డ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశానికి ఆధ్యక్షత వహించిన పట్టణం ఏ పాపారావు ఎం.ఎల్.ఎ. ప్రాజెక్టు పోలీసులు ఎటువంటి వారిపైనా కేసులు పెట్టడంవల్ల ఆందోళన వ్యక్తంచేస్తూ సభ మరో తీర్మానం చేశారు.

పట్టణంలో శాంతిభద్రతలను పరిరక్షించడానికి విలువైన సంఘ విద్రోహులను నిర్బంధించడానికి ఆర్డినెన్సు ప్రకటించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆయన వెలిబుచ్చారు.

బంగ్లాదేశ్‌పై ప్రతిపక్షాల వైఖరికి ప్రధాని ఆందోళన

ఆగస్టు 15 న నిరసన ప్రదర్శనలు జరపడం అనుచితమని వివరణ

న్యూఢిల్లీ, జులై 24—

బంగ్లాదేశ్‌ను గుర్తించడంలో ప్రభుత్వం వైఫల్యం పట్ల నిరసనగా రెడ్‌పోర్ట్ దగ్గర స్వాతంత్ర్య దినోత్సవాలలో అల్లరి చేసి, తన ప్రసంగానికి అంతరాయం కలిగించాలని కొన్ని ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నట్టు వచ్చిన వార్తలపట్ల ప్రధాని విచారం వెలిబుచ్చారు.

ఈ వార్త నిజమైతే, ఇది మిక్కిలి అనుచితమైన చర్య అని, అటువంటి ప్రధానమైన రోజున కూడా ఇండియాలో ఐక్యత లేదని ప్రపంచానికి తెలియజేయడమే అవుతుందని ఆమె అన్నారు.

బంగ్లాదేశ్ సమస్యపై ప్రభుత్వానికి తమ ముక్తకంఠతో తెలిపే నిమిత్తం సభేరీ, సంగ్రోరి గ్రామాలనుంచి వచ్చిన ప్రజల సమక్షంలో ఆమె ప్రసంగించారు.

పౌరహక్కుల నిరాకరణ చేయడం ద్వారా మన దేశం ప్రపంచం దృష్టిలో లేకుండా కావడానికి జనసంఘ్‌తోడ్పడుతున్నదని ఆమె అన్నారు. ప్రజలందరికీ సమానమైనదే ఇండియా అనేదే ఆధారపడివున్నదని ఆమె పేర్కొన్నారు. బంగ్లా సమస్యవల్ల అధికభారం ఏర్పడినప్పటికీ ఇండియా అభివృద్ధి కృషిని అగ్రింపబోదని ఆమె విశదపరచారు.

అన్ని సమస్యలు క్రమంగా వాటంతటవే పరిష్కరింపబడతాయని, తొగుడు దేశం ఎదుర్కొన్న అనేక సమస్యలవలెనే బంగ్లాదేశ్ సమస్య కూడా పరిష్కరింపబడుతుందని ఆమె వివరించారు.

పాకిస్తాన్‌లో, ఇతర ప్రాంతాలలో కూడా అశాంతి చెలరేగుతున్నదని, అయితే వాటి జనాభా తక్కువ కనుక, ఆ సంఘటనల గురించి విదేశాలకు తెలియడంలేదు ప్రధాని అన్నారు.

అంతకుముందు బంగ్లాదేశ్ నిధికి 1001 రూపాయలు సమర్పించడానికి వచ్చిన లోడీ ఎస్టేట్ ప్రజల సమక్షంలో ప్రసంగిస్తూ ఇండియా సర్వదా న్యాయంకొనసాగిపోతూ తున్నదని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

ఉద్యోగులజీతాలలో మినహాయింపులు

రాష్ట్రప్రభుత్వం కొత్త ఉత్తర్వు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 25— రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జీతాలనుంచి ఎత్తివేసి చేయవలసిన మినహాయింపులు ఆగస్టు 1 వ తేదీన చెల్లించే జులై జీతం నుంచి గాక ఆ తదుపరి నెలలో జీతాల నుంచి తీసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది

జులై నెల వేతనాలనుంచే తీసుకోవాలని లోగడ జారీ చేసిన ఉత్తర్వును ప్రభుత్వం సవరించింది.

ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం వారి విజ్ఞప్తి పురస్కరించుకొని ఈ సవరణ చేశారు.

ముద్రాసులో దాదాపు 388.50 లక్షల ఖర్చుతో జారీ మత్స్య పరిశోధన కేంద్రాన్ని ప్రారంభించడానికి ఉద్దేశించిన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమోదించింది.

ఒకే కాన్పులో 15 మంది పిల్లలు

రోమ్, జులై 25— నిన్న ఇక్కడ వైద్యులు ఒక స్త్రీకి శస్త్ర చికిత్స చేసి ఏడు హేనునుమంది శిశువుల మృత దేహాలను తొలగించినట్లు వెల్లడించారు.

ఒకే కాన్పులో 15 మంది పిల్లలలో గర్భధారణ జరగడం వైద్య చరిత్రలో అపూర్వ విషయంగా భావిస్తున్నారు. ఈ స్త్రీ వయస్సు 35 సంవత్సరాలు.

పదిహేనుమంది శిశువులలో ఎనిమిది మంది మగపిల్లలు. అయిదుగురు ఆడపిల్ల లు పూర్తి అశక్తి పొందారు. వారు ఒక్కొక్కరు సుమారు 150 గ్రామం బరువు వున్నారు. కదలడానికి గాని, గాలిపీల్చడానికిగాని తగినంత బలంలేనందున వారందరు మరణించి వున్నట్టు డాక్టర్లు చెప్పారు.

ఈ స్త్రీకి ఎనిమిదేళ్ళ క్రితం ఒక సుమార్తె కలిగింది.

ఆ తర్వాత ఆమె మగపిల్లవాడినికోరి, హార్మోన్ చికిత్స పొందింది. నాలుగు నెలరాగానే అస్వస్థతలు కాగా ఆమెను ఆసుపత్రిలో చేర్చారు. డాక్టర్లు అప్పుడు ఆపరేషన్ చేసి 15 మంది పిల్లల దేహాలను తీసివేశారు.

గత దిట్ట మాసంలో ఒక ఆస్ట్రేలియన్ వనితకు తొమ్మిదిమంది పిల్లలు పుట్టారు. వారందరు కొద్ది రోజులలోనే మరణించారు.

రాజమండ్రిలో అక్కుళ్ళు బియ్యం ధర పెరుగుదల

రాజమండ్రి, జులై 25— అక్కుళ్ళు బియ్యం ధర క్వింటాలుకు 25 రూపాయలు పెరిగింది. ఇక్కడ జూలై నెల మొదటి వారంలో అక్కుళ్ళు బియ్యం క్వింటాల్ పంద రూపాయలు వున్నది నేడు క్వింటాల్ అక్కుళ్ళు బియ్యం 125 రూపాయలు అమ్ముతున్నాయి

ధరల పెరుగుదల అరికట్టడానికి ఆహార వాణిజ్య సంస్థ ద్వారా బియ్యం విడుదల చేయించవలసిందని, స్థానిక ప్రెస్ క్లబ్ కార్యవర్గం నిన్న సాయంత్రం సమావేశమై ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానించింది.

మెసిక్ జిల్లాలో కూరగాయలపరిశ్రమ

హైదరాబాద్, జులై 24— పొడి పండు పొడి కూరగాయలను ఏడాదికి 450 టన్నుల మేరకు ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీని మెదక్ జిల్లా సెంగోల్పడానికి భారత ప్రభుత్వం కలకత్తాకు చెందిన శ్రీ ఎం.ఎల్ మిత్తల్‌కు అనుమతి ఇచ్చింది.

రాష్ట్ర ప్రభుత్వం సిఫారసుపై కేంద్రం ఈ నిర్ణయం గైకొన్నది.

కిరోసిన్ స్టవ్‌లవల్ల అగ్నిప్రమాదాలు

సగటున సంవత్సరానికి జంటనగరాలలో 50 మంది మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 25— కిరోసిన్ స్టవ్‌లవల్ల జరిగిన అగ్నిప్రమాదాలలో జంట నగరాలలో సంవత్సరానికి సగటున దాదాపు 50 మంది, వీరిలో ఎక్కువగా స్త్రీలు మరణిస్తున్నట్లు నేడిక్కడ పోలీసు కమిషనర్ తెలియ జేశారు.

మిగిలిన అనేక కేసులలో ప్రాణికి బయట పడినవారు అవయవాలు కాని, ముఖాలు వికృతంగా తయారైనట్టు ఆయన చెప్పారు.

అసెంబ్లీలో పాత కాంగ్రెసు బలం పదికి తరుగుదల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 24— రాష్ట్ర శాసన సభలో ప్రతిపక్ష కాంగ్రెసు బలం ఎదికి తగ్గిపోయింది.

పార్టీకి మరొక పర్యాయ రాజీనామా ఇవ్వడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.

శ్రీ మునుస్వామి వార్షికి రాజీనామా ఇచ్చారని, ఆయన ఇండిపెండెంట్ సభ్యుడుగా వ్యవహరించవలసిందని డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవనాయుడు ప్రకటించారు.

మొట్టమొదట పార్టీ బలం 14, మధ్యంతరం ఎన్నికల అనంతరం ముగ్గురు రాజీనామా చేశారు.

రాజీనామా చేసిన సభ్యులు శ్రీ రామ సుబ్బారెడ్డి, శ్రీ గొగినేని సత్యనారాయణరావు, శ్రీ గంట్లాన మార్కండేయులు.

శ్రీ శేషారావు షెడ్యూల్ తెలంగాణా ప్రజా సమితిలో చేరారని కూడా డిప్యూటీ స్పీకర్ ప్రకటించారు.

29 న హైదరాబాద్‌లో కార్యవరం సమావేశం

హైదరాబాద్, జులై 24— సంస్థకు సంబంధించిన వ్యవహారాలను చర్చించే నిమిత్తం ప్రతిపక్ష కాంగ్రెసు లెజిస్లేటర్స్ పార్టీ కార్యవరం సంయుక్త సమావేశం ఈ నెల 24వ తేదీన ఇక్కడ పార్టీ కార్యాలయంలో జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రకాశ కొట్యయ్య ప్రకటించారు.

పొగవల్ల ఊపిరాడక ఒకే కుటుంబంలో ఆరుగురి మరణం

కర్నూలు జిల్లాలో

కర్నూలు, జులై 25— ఇక్కడకు సుమారు 30 కిలోమీటర్ల దూరంలో వున్న పైలెట్టి గ్రామంలో పొగవల్ల ఊపిరాడక ఒకే కుటుంబంలో ఆరుగురు సజీవ నిన్న చనిపోయారు.

ఇంటి తలుపులన్నీ మూసివేసి ఎల్లమ్మ అనేవ్యక్తి ఆమెకోడలు, ఇద్దరు కుమారులు ఇరుకు గదులలో నిద్ర పోయారు. ఆ ఇంటిలో నిల్వచేసిన వేరుశనగకాయ గుట్టలు కరోసిన్ బుడి పొరపాటునపడి, నెమ్మదిగా రాజుకొనడంవల్ల వచ్చిన పొగవల్ల ఊపిరాడక వారు అలుగుడు చనిపోయారు.

ఆంధ్రజ్యోతి జులై 26. సోమవారం 3 వ పేజీ

"త్వరలోనే ఉభయ కాంగ్రెసుల సమైక్యత"

ఆరునెలలలో శ్రీమతి గాంధి ప్రధాని పదవి విడిచిపెడతారని శ్రీ బలరాజ్‌మధోక్ జోస్యం

అహమ్మదాబాద్, జులై 25— ఉభయ కాంగ్రెసు పార్టీలు కొద్దికాలంలోనే ఐక్యమైపోతాయని జనసంఘం నాయకుడు బలరాజ్ మధోక్ నేడిక్కడ చెప్పాడు.

రాష్ట్రాల విద్యార్థుల, ఉపాధ్యాయుల సమావేశంలో ప్రసంగిస్తూ, దేశంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో బహుశా రెండు కాంగ్రెసులు పుండకపోవచ్చునని ఆయన చెప్పాడు.

అది నెలలో శ్రీమతి ఇందిరా గాంధి ప్రధాన మంత్రి పదవి విడిచిపెడతారని శ్రీ మధోక్ చెప్పాడు.

తెలంగాణా సమస్య

(1 వ పేజీ తరువాయి)

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీతో సహా కేంద్ర నాయకులు తెలంగాణా సమస్యపై ప్రజాసమితి పై జరిగిన అర్థంచేసుకోవడానికి, సంతృప్తికరమైన పరిష్కారానికి రావడానికి ప్రయత్నిస్తున్న సమయంలో ఎటువంటి నిర్ణయాలకైనా, పర్యవసానాలకైనా తాము సిద్ధమని శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రికి ప్రధాని పిలుపు?

మరొకసారి సంప్రదింపుల నిమిత్తం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని, కడితర ఆంధ్ర నాయకులను శ్రీమతి ఇందిరా గాంధి కొంత రోజులలోనే ఢిల్లీకి ఆహ్వానించనున్నట్లు తెలియవచ్చింది.

ముఖ్యమంత్రితో కేంద్రప్రభుత్వ అనంతరం శ్రీ చెన్నారెడ్డి ప్రధానితో తుది చర్చలు జరపనున్నారు.

జులై 21 వ తేదీన ఇక్కడికి వచ్చిన శ్రీ చెన్నారెడ్డి కేంద్ర ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంతోను, హోం శాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్‌తోను గత మూడు రోజులుగా అనేకసార్లు చర్చలు జరిపారు.

శ్రీ చెన్నారెడ్డి కొత్త కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పంతీపయ్యను కూడా కలుసుకుని సంప్రదింపులు జరిపారు.

శ్రీ చెన్నారెడ్డి అభిప్రాయాలను విన్న ఇద్దరు కేంద్ర మంత్రులు ప్రధానికి కలుసుకొని సమస్యను చర్చించారు. ఇప్పుడువారు మరొకసారి శ్రీచెన్నారెడ్డితో చర్చలు జరుపుతున్నారు.

కొత్త ఫ్యాక్టరీలు నెలకొల్పడానికి బృహత్తర కార్యక్రమం

హైదరాబాద్ కెమికల్స్, ఫైర్‌లైజర్స్ సంస్థచే రూపకల్పన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 25— ప్రభుత్వ సంస్థ అయిన హైదరాబాద్ కెమికల్స్, ఫైర్‌లైజర్స్ సంస్థ కొత్త ఫ్యాక్టరీలను నెలకొల్పడం ద్వారా, కొత్త రకాల ఉత్పత్తులు ప్రారంభించడం ద్వారా ఈ సంవత్సరంలో 1.50 కోట్ల రూపాయల విలువగల సరుకును ఉత్పత్తిచేయాలని బృహత్తర ప్రణాళిక రూపొందించింది.

సంస్థ ప్రతినిధి నేడు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని మునిసిపాలిటీల కల్పించికి అవసరాలు తీర్చడానికి రోజుకు 30 టన్నులు ఉత్పత్తిజేసే ఎటిక్ ఫ్యాక్టరీని ఈసంవత్సరం ప్రారంభించనున్నట్టు చెప్పాడు. ఆ ఫ్యాక్టరీ నిర్మాణానికి సుమారు 4 లక్షల రూపాయలు వ్యయం అవుతుంది.

ఇదిగాక గంధకికామ్లము, సూపర్ ఫాస్ఫేట్స్, అన్నిరకాల ఎరువులు రాష్ట్రంలోపల, వెలుపల ఎక్కువగా అమ్ముడవుతున్నందున ఆ సంస్థ డైరెక్టర్లతో ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆ ప్రతినిధి చెప్పాడు.

ప్రస్తుతం ఈ సంస్థ క్రింద రోజుకు 50 టన్నుల ఉత్పత్తి శక్తిగల గంధకికామ్ల ఫ్యాక్టరీ, రోజుకు 150 టన్నుల ఉత్పత్తి శక్తిగల సూపర్ ఫాస్ఫేట్స్ ఫ్యాక్టరీ, రోజుకు 150 టన్నుల ఉత్పత్తి శక్తిగల ఎరువుల మిశ్రమ ఫ్యాక్టరీ ఉన్నాయని, అమ్మకాలు నెమ్మదిగా పెరుగుతున్నాయని ఆయన చెప్పాడు.

భవిష్యత్తులో కోడో సల్ఫూరిక్ యాసిడ్, బ్యాటరీగెడ్ యాసిడ్, డై క్రోమైట్స్‌వంటి యాసిడ్ ప్రాతిపదికగాగల రసాయనాలను ఉత్పత్తి చేయాలని బోర్డు నిర్ణయించినట్టు ఆ ప్రతినిధి చెప్పాడు.

ఈ కొత్త రకాలను ఉత్పత్తి చేయడం వల్ల, గత మూడు సంవత్సరాలుగా అవిశ్రాంత కారణాలవల్ల ఎక్కువ నష్టాలు వస్తున్న ఈ సంస్థ లాభాలు సంపాదించడం ప్రారంభిస్తుందని ఆయన చెప్పాడు.

కొన్ని పరిశ్రమలలో గృహప్రావాన్ని దట్టంగా చేయాలని కేంద్రానికి లిఖితపూర్వకంగా ప్రభుత్వం సిఫారసు చేసినట్లు ఆరోగ్య మంత్రి శ్రీ అంబాషంకర్ వెల్లడించినట్టు మద్రాసు వార్త.

కొత్త కాంగ్రెసు లెజిస్లేటర్లు ఢిల్లీ పయనం

తెలంగాణా సమస్యపై తమ అభిప్రాయాలను కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి తెలియజేయడానికి పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ నరసారెడ్డి నాయకత్వాన తెలంగాణాకు చెందిన కొత్త కాంగ్రెసు లెజిస్లేటర్ల ప్రతినిధివర్గం నేటి సాయంత్రం ఢిల్లీ వెళ్ళారు.

ఈ ప్రతినిధివర్గంలో ఇద్దరు మంత్రులు, శ్రీ ఎ. పురుషోత్తమరెడ్డి, శ్రీమతి రోజా మిశ్రి, పీసీసీ, శ్రీ కె. రామిరెడ్డి, ప్రాంతీయ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ రాజమల్లు, శ్రీ సిహెచ్. సత్యనారాయణ వున్నారు.

పి.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ కైపాల్ రెడ్డి, మరి కొంతమంది సభ్యులు ఇదివరకే రేపు ఢిల్లీ వెడుతున్నారు.

నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన తెలంగాణా కొత్త కాంగ్రెసు లెజిస్లేటర్ల సమావేశం వెలిబుచ్చిన ఏకాభిప్రాయాన్ని పురస్కరించుకొని ఈ ప్రతినిధివర్గం ఢిల్లీ వెళ్ళింది. ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించనున్నారు పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ నరసారెడ్డి ఆ సమావేశం కోరింది.

గత రాత్రి జరిగిన సమావేశం ఎట్టి తీర్మానం అమోదించలేదని పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ కైపాల్ రెడ్డి పత్రికల వారితో చెప్పినప్పటికీ రాష్ట్రంలో మామూలు పరిస్థితులు నెలకొనుతున్న తరుణంలో కొంత మంది వ్యక్తులు మరొక మనుగుడు ప్రత్యేక రాష్ట్రం ఉద్యమాన్ని కొనసాగించడానికి యత్నిస్తున్నారని ప్రధాని దృష్టికితెస్తూ ఒక తీర్మానం చేసినట్లు తెలుస్తున్నది.

అధికోత్పత్తి సాధనకు సమగ్ర పథకం

పారిశ్రామికాభివృద్ధి శాఖ సంకల్పించిందని మంత్రి మొయినుల్ హక్ చౌధురి వెల్లడి

న్యూఢిల్లీ, జులై 24— అధికోత్పత్తి త్వరలో సాధించడానికి సమగ్ర పథకాన్ని రూపొందించాలని పారిశ్రామికాభివృద్ధి శాఖ సంకల్పించింది.

పునర్నిర్మించబడిన జాతీయ ప్రొడక్టివిటీ కౌన్సిల్ మొదటి సమావేశాన్ని ప్రారంభిస్తూ పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ మొయినుల్‌హక్ చౌధురి ఈ విషయం చెప్పారు.

ఉత్పత్తి కృషి అన్న అంశంపై త్వరలోనే ఒక గోష్ఠిని నిర్వహించాలని తాను యోచిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

అధికోత్పత్తికి అవసరమైన వాతావరణాన్ని సృష్టించడానికి కొత్త మార్గాలను సూచించే ఉద్దేశ్యం పరిశ్రమల యజమానులు, ట్రేడ్ యూనియన్ల అభిప్రాయాలను స్వీకరించడం ఈ గోష్ఠి ఏర్పాటు చేయడంలో ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.

దేశ ఆర్థిక ప్రగతి సాధనకు అధికోత్పత్తి మిక్కిలి అవసరమని ఆయన నిశ్చయపరచారు.

ఉత్పత్తి లాభాలలో కార్మికులు వాటా గురించి దేశవ్యాప్తంగా ఆమోదం పొందిన సూత్రాన్ని రూపొందించ లేకపోవడంవల్ల ఆయన విచారం వెలిబుచ్చారు.

అధికోత్పత్తి, లాభాల పంపిణీ సమస్య మిక్కిలి క్లిష్టమైనదని, అయితే హెచ్చిన ఉత్పత్తిలో కార్మికులకు తగిన వాటా గురించి హామీ ఇవ్వకపోతే, అధికోత్పత్తి కృషిలో పారిశ్రామిక వరిశం వుండదని ఆయన అన్నారు.

తెలంగాణా సమస్య పరిష్కారానికి కొత్తగా నాలుగు అంశాల పథకం

కేంద్ర నాయకులతో శ్రీ చెన్నారెడ్డి చర్చలు

రాష్ట్ర నాయకత్వం మార్పు గురించి ప్రజాసమితి పట్టుదల

న్యూఢిల్లీ, జులై 24—

తెలంగాణా సమస్య పరిష్కారానికి నాలుగు అంశాల గల పథకంపై ప్రస్తుతం ప్రజాసమితి చైర్మన్ డాక్టర్ ఎం. చెన్నారెడ్డికీ, కేంద్ర నాయకులకు మధ్య చర్చలు జరుగుతున్నట్టు తెలుస్తున్నది.

రాజకీయ, పరిపాలనా సంబంధాలలో మార్పులు కూడా ఈ పథకంలో వున్నాయి.

డాక్టర్ చెన్నారెడ్డి నేడు కేంద్ర హోమ్ శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్‌తో గంట సేపు చర్చలు జరిపారు. ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంతో ఇంతకు పూర్వమే శ్రీ చెన్నారెడ్డి సంప్రతింపులు జరిపారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యతో కూడా శ్రీ చెన్నారెడ్డి నేడిక్కడి చర్చలు జరిపారు.

ఈ పథకం క్రింద ఆంధ్రప్రదేశ్ నాయకత్వం సమస్యను ప్రధానికి విడిచిపెట్టడం జరుగుతుంది.

బడ్జెట్, అభివృద్ధి విషయాలలో తెలంగాణా ప్రాంతీయ పంపూనికి సరిగిన హెచ్చు అధికారాలు ఇవ్వడం, ఆ సంఘం నిర్ణయాలను తప్పనిసరిగా అమలు జరపడం కూడా ఈ పథకంలో ఒక భాగం.

రాష్ట్రపతి ఉత్తర్వును సవరించడం ద్వారా దానిని సాధించవచ్చు.

తెలంగాణా పి. సి. సి.

తెలంగాణాకు ప్రత్యేక ప్రదేశ్ కాంగ్రెసు కమిటీని ఏర్పాటు చేయాలని కూడా నాలుగు అంశాల పథకంలో వుంది.

ప్రత్యేక ఎన్నికల కమిటీ కూడా వుండాలని దానిలో ఏడుగురు ప్రజాసమితి సభ్యులు ముగ్గురు కొత్త కాంగ్రెసు సభ్యులు వుండాలని సూచించినట్లు తెలుస్తున్నది.

1972 ఎన్నికలలో తెలంగాణా ప్రజాసమితికి అభ్యర్థుల నిర్ణయంలో కీలకమైన పాత్రను యివ్వడానికి ఈ ఏర్పాటు ఉద్దేశించినట్టు తెలియవచ్చింది.

ఈ ప్రతిపాదనలపై శ్రీ చెన్నారెడ్డి తన అభిప్రాయాలను ప్రకటించలేదు. ప్రతిపాదనలు కూడా శాస్త్రీయమైనవేనని అంటున్నారు.

ఆంధ్ర రాజకీయ బాని నాయకత్వం గురించి కేంద్ర నాయకుల అభిప్రాయాన్ని స్పష్టంగా తెలుసుకోవాలని తెలంగాణా ప్రజాసమితి పైభరిగా కన్పిస్తున్నది.

1972 ఎన్నికల తరువాత రాష్ట్ర నాయకత్వాన్ని కొత్తవారికి అప్పగించడం గురించి స్పష్టమైన హామీని ప్రజాసమితి కోరుతున్నది.

అయితే కేంద్ర నాయకులు ఈ విషయంలో ఇంతవరకు ఎటువంటి హామీని యివ్వలేదు.

ప్రధానితో శ్రీ చెన్నారెడ్డి ఒకటి రెండు రోజులలో సంప్రతింపులు జరపవచ్చునని యు. ఎన్. ఐ. వార్తా సంస్థ తెలియజేస్తున్నది.

కె. సి. పంత్‌తో తిరిగి చెన్నారెడ్డి చర్చలు

న్యూఢిల్లీ, జులై 24— తెలంగాణా ప్రజాసమితి చెయిర్మన్ డాక్టర్ చెన్నారెడ్డి నేటి సాయంత్రం తిరిగి కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్‌తో చర్చలు జరిపారు.

డాక్టర్ రెడ్డి ప్రధానితో చర్చలకు ముందు మరొకసారి ప్లానింగ్ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంను కలుసుకోవచ్చునని తెలుస్తున్నది.

రామకృష్ణ మఠానికి 25 ఎకరాలు దానం

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్, జులై 24— మల్కాజిగిరిలో గుడుకుంట పాకాలా ప్రాంతంలోని దానికి రామకృష్ణ మఠానికి 25 ఎకరాల భూమి దానంగా ఇవ్వడానికి రాష్ట్ర మంత్రి వర్గం నిన్న నిర్ణయించింది.

క్యాబినెట్ సమావేశం నిన్న సాయంత్రం జరిగింది.

బంగ్లాదేశ్ శరణార్థులకు పునరావాస సౌకర్యం కల్పించాలని కేంద్రం ప్రాదేశిక లేఖను చర్చించి. రాష్ట్రంలో నాలుగు జిల్లాలలో రెండులక్షల మందికి వసతిసౌకర్యం కల్పించాలని నిర్ణయించింది. అందులో ఒక జిల్లాన్ని కరీంనగర్ జిల్లాలోని అంతర్‌గాం వద్ద ఏర్పాటు చేస్తాడు.

బంగ్లాదేశ్ శరణార్థులకు సహాయం చేయాలని ఎన్నికల బెంగాల్ మాజీ గవర్నర్ కుమారి పద్మజానాయుడు చేసిన విజ్ఞప్తి ననుసరించి, అయిదులక్షల రూపాయలు విలువగల చేనేత చీరలను, ఇతర వస్త్రాలను పంపించడానికి క్యాబినెట్ నిర్ణయించింది.

ఢిల్లీలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌సమీపంలో చేనేత వస్త్రాలయం నిర్మించుకోడానికి అఖిలభారత చేనేత వస్త్రాల మార్కెటింగ్ కోపరేటివ్ సొసైటికి 63 వెల్ల స్థలాన్ని ఇవ్వడానికి కూడా మంత్రివర్గం నిర్ణయించింది.

డాకా, జులై 24— ఇక్కడకు సుమారు 48 కిలోమీటర్ల దూరంలో బిడగాంగ్ రోడ్డుపై మండుగనిపైగా ట్రక్కు ఒకటి పోవడంవల్ల, అది ప్రేలడంతో ట్రక్కులో ప్రయాణం చేస్తున్నవారిలో ముగ్గురు చనిపోయారు. మరి ఇద్దరు గాయపడ్డారు.

గత బుధవారంనాడు జరిగిన ఈ సంఘటన సంబంధంగా ఎవరినీ అరెస్టు చేయలేదని పోలీసులు తెలియజేశారు.

అన్నామలైలో ఉద్రిక్త పరిస్థితి

విశ్వవిద్యాలయం ఆవరణలోని రిజర్వాయర్‌లో మృతదేహం

మద్రాసు, జులై 24 — అన్నామలై విశ్వవిద్యాలయం ఆవరణలోని రిజర్వాయర్‌లో నేటి ఉదయం మృతదేహం ఒకటి కనిపించడంతో విశ్వవిద్యాలయం ఆవరణలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

ఇక్కడకు అందిన అధికార సమాచారాన్నిబట్టి, సుమారు రెండు వందలమంది విద్యార్థులు ఆ రిజర్వాయరు వద్ద చేరి, పోలీసులు ఆ మృతదేహాన్ని తొలగించడానికి అనుమతించలేదని, విద్యార్థులు కూడా ఆ మృతదేహం ఎవరిదో గుర్తించలేక పోయారని తెలుస్తున్నది.

శవ పరీక్ష జరిపే సమయంలో విద్యార్థుల ప్రతినిధులు, విశ్వవిద్యాలయ డాక్టరు వుండడానికి అంగీకరించిన తరువాత, ఆ మృతదేహాన్ని అక్కడనుంచి పోలీసులు శవపరీక్షకు తీసుకెళ్ళడానికి అంగీకరించారు.

విశ్వవిద్యాలయం ఆవరణలో విన్న జరిగిన సంఘటనలపై న్యాయవిచారణకు రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు న్యాయమూర్తిని నియమించింది.

స్నాతకోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయం ముఖ్యమంత్రికి డాక్టరేట్ ఇస్తున్న సందర్భంలో విద్యార్థుల అందుకు వ్యతిరేకంగా విన్న పాయంత్రం నల్లజెండాల ప్రదర్శనలు జరపడంతో ఆ ఆవరణలో దౌర్జన్య సంఘటనలు జరిగాయి.

రాళ్లు విసిరినందుకు, మారణాయుధాలు కలిగివున్నందుకు పదిమందిని అరెస్టుచేసినట్లు అధికార ప్రతినిధి నేడిక్కడ చెప్పారు. వారు విద్యార్థులుకారని. ఇతర జిల్లాలనుంచి వచ్చినవారని ఆ ప్రతినిధి చెప్పారు.

ఇరాక్‌తో దౌత్య సంబంధాలు రద్దు

సూడాన్ ప్రభుత్వం చర్య

కీరూట్, జులై 24— బాగ్దాద్ తమ ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకుంటున్నదని ఆరోపిస్తూ సూడాన్ నేడు ఇరాక్‌తో దౌత్యసంబంధాలను రద్దు చేసుకున్నది.

ఈ విషయాన్ని ఇక్కడి సూడాన్ రాయబార కార్యాలయం ప్రకటించింది.

మొదటి ఇన్నింగ్స్‌లో భారత జట్టుకు ఆధిక్యం

లండన్ టెస్ట్‌లో 313 పరుగులకు ఇండియా ఆలౌట్ : సోల్కార్ ప్రతిభ

లండన్ జులై 24—

ఇంగ్లండ్‌తో జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్ట్ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో భారత జట్టు తొమ్మిది పరుగుల ఆధిక్యం సంపాదించింది.

మొదటి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ జట్టు చేసిన 304 పరుగులకు జవాబుగా భారత జట్టు 313 పరుగులు చేసి అంతా అవుటయారు.

భారత జట్టు — స్నో, ప్రైస్ వంటి ఫాస్ట్ బౌలర్ల ధాటిని ఎదుర్కొని, మేఘావృతమైన జల్లులతో కూడిన వాతావరణాన్ని ఎదుర్కొని అమాత్రం అధిక్యత అయినా సంపాదించిందంటే దానికి ప్రధాన కారకుడు భారత ఆల్ రౌండర్ ఏకనాథ్ సోల్కార్.

175 పరుగులకే అయిదు వికెట్లు కోల్పోయిన తరుణంలో బ్యాటింగ్‌కు వచ్చి భారత జట్టు 313 పరుగులు చేసేవరకు అవుట్ కాకుండా నిలిచిన సోల్కార్ 67 పరుగులు చేశాడు. ప్రస్తుత పరిస్థితులలో సోల్కార్ చేసిన ఈ పరుగులు అమూల్యమైనవి.

అరవ వికెట్టుకు ఇతడు విశ్వనాథ్‌తో కలసి 92 పరుగులు చేశాడు.

విశ్వనాథ్ 68 పరుగులు చేసి హాఫ్ బౌలింగ్‌లో అవుటయాడు. తరువాత వచ్చిన అబిద్ అలీ ఆరు పరుగులు చేసిన తరువాత అవుటయాడు. వెంకటరాఘవన్ 11 పరుగులు మాత్రమే చేశాడు.

స్కోరు వివరాలు: ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్ 304, భారతజట్టు మొదటి ఇన్నింగ్స్:

అశోక్ మన్కడ్ బి. స్నో	1
గవాస్కర్ బి. ప్రైస్	4
వాడేకర్ బి. జి ఫోర్డ్	85
విజ్జీయాన్ బి జి ఫోర్డ్	25
సచ్చినాథ్ బి. హటన్	68
ఇంజనీర్ బి హటన్	28
సోల్కార్ బి జి ఫోర్డ్	67
అబిద్ అలీ బి. స్నో	6
వెంకటరాఘవన్ బి. ప్రైస్	11
బేడీ బి జి ఫోర్డు	0
చంద్రశేఖర్ (నాటౌట్)	0
ఎక్స్‌ట్రాలు	18
మొత్తం	313

శ్రీమతి నందినీ సత్పథికి కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ.ల విజ్ఞప్తి

అసెంబ్లీ ఉప ఎన్నికలో పోటీ చేయాలని

భువనేశ్వర్ జులై 24— సెప్టెంబర్ 28 వ తేదీ ఒరిస్సా అసెంబ్లీలో నాలుగు స్థానాలకు జరిగే ఉప ఎన్నికలలో ఒక దానిని పోటీ చేయాలని ఎలుపుడు అధికార కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఎ.లు కేంద్ర రేడియో సమాచార శాఖ స్టేట్ మంత్రి శ్రీమతి నందినీ సత్పథికి విజ్ఞప్తి చేశారు.

ఆమె నేడు ఢిల్లీనుంచి రాగానే అసెంబ్లీలో కాంగ్రెస్ సభ్యులతో చర్చలుజరిపారు. అసెంబ్లీకి పోటీ చేయాలని ఎలుపుడు తనను కోరారని అయితే తాను ఇంకా ఎట్టి నిర్ణయం చేయలేదని ఆమె చెప్పారు.

బంగ్లాదేశ్ శరణార్థులకు విదేశీ సహాయం

99 కోట్ల మేరకు లభించినదట

న్యూఢిల్లీ. జులై 24— బంగ్లాదేశ్ శరణార్థులకు సహాయార్థం విదేశాలనుండి ఇండియాకు ఇంతవరకు 99 కోట్ల రూపాయల మేరకు తోడ్పాటు లభించింది.

ఈ మొత్తంలో 211 కోట్ల మేరకు నగదు రూపంలో వచ్చింది.

బంగ్లాదేశ్ గుర్తింపు

మార్క్సిస్టు పార్టీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ. జులై 24—బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని ఇండియా గుర్తించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కోరింది.

గుర్తింపును యివ్వడంలో జాప్యం జరగడం ప్రమాదకరమని పార్టీ బ్యూరో నేడు తీర్మానంలో హెచ్చరించింది.

బంగ్లాదేశ్‌కు గుర్తింపు

దేశంలోని పలువురు మేధావుల, రచయితల, రాజకీయ నాయకుల సూచన

న్యూఢిల్లీ, జులై 24—

బంగ్లాదేశ్‌ను ఇండియా, ఇతర ప్రజాస్వామ్య దేశాలు వెంటనే గుర్తించాలని దేశంలోని పలువురు విద్యావేత్తలు, రచయితలు, రాజకీయ నాయకులు సూచించారు.

దేశంలో లోగడ పరిష్కరించబడిన పెద్ద సమస్యలలోనే బంగ్లాదేశ్ సమస్యను కూడా పరిష్కరించగలమని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఢిల్లీలో చెప్పారు.

పాకిస్తాన్ సైనికుల కిరాతక కృత్యాల మూలంగా ఏర్పడిన సమస్యను ఎదుర్కొనడానికి ప్రజలు అప్రమత్తతతో వుండాలని ఢిల్లీలో బంగ్లాదేశ్ పక్షపాత సంఘం ఏర్పాటు చేసిన గోష్ఠిలో ప్రసంగిస్తూ, కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ చెప్పారు.

దేశ విభజన కాలంలో అల్లర్లు మూలంగా మరణించిన వారికంటె 90 శాతం ఎక్కువగా బంగ్లాదేశ్ సంక్షోభంలో మరణించారని రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ బర్కతుల్లాఖాన్ ఉదయపూర్‌లో చెప్పారు.

పాకిస్తాన్ సైనిక ప్రభుత్వం ఆత్మహత్యా సదృశంగా వ్యవహరిస్తున్నదని ఆయన అన్నారు.

సుప్రసిద్ధ రచయిత, చిటగాంగ్ యూనివర్శిటీ ప్రొఫెసర్ సయ్యద్ అలీఅహసన్ బెంగుళూరులో మాట్లాడుతూ, మార్చి 25 నుంచి పశ్చిమ పాకిస్తాన్ సైనికులు పది లక్షలమంది ప్రజలను హతమార్చారని పేర్కొనారు.

చైనా ఆయుధ సహాయంపై శ్రీ సుందరయ్య విమర్శ

పాకిస్తాన్ పాలిస్తున్న ప్రభుత్వానికి చైనా ఆయుధ సహాయం చేయడాన్ని మార్క్సిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య విమర్శించారు.

విద్యుచ్ఛక్తి అభివృద్ధి సంస్థలలో మార్పులు

కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలిస్తున్నదని మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు వెల్లడి

న్యూఢిల్లీ, జులై 24—

విద్యుచ్ఛక్తి అభివృద్ధి సంస్థలలో రాష్ట్రాలలోను, కేంద్రంలోను మార్పుచేయవలసిన అవసరాన్నిగురించి కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించిన తరువాత అవసరమైతే తగిన శాసనం చేయగలమని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు చెప్పారు.

దేశంలో విద్యుదుత్పత్తి కృషిని ఒక కేంద్ర ఆధిపత్యం క్రిందకు తీసుకురావాలని ప్రభుత్వం తీవ్రంగా యోచిస్తున్నదని ఆయన చెప్పారు. ఈ అంశాన్ని విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాలతో సంప్రతించి నిర్ణయించవలసి వుంటుందని ఆయన చెప్పారు.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, పరవరా పరిశోధన అభివృద్ధి కృషిలో కేంద్రం బాధ్యతలను సంబంధించిన అంశాలను ప్రస్తుతం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు. విద్యుదుత్పత్తికి సంబంధించి మొత్తం పరిస్థితిని పరిశీలించడానికి కమిటీని నియమిస్తున్నారని ఆయన చెప్పారు.

వినియోగదారులకు విద్యుచ్ఛక్తి సరఫరాకు అంతరాయం కలగకుండా చేయడంలో కృషి చేసినవారికి ప్రోత్సాహం అవార్డులను ఇవ్వాలని డాక్టర్ రావు సూచించారు.

ప్రివీపర్సుల బిల్లుపట్ల స్వతంత్ర పార్టీ వైఖరి

పారీ ఎం. పి. లు ప్రజాభిప్రాయాన్ని మన్నించగలరని ఆచార్య రంగా ఆశాభావం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) పొన్నూరు, జులై 24—

రాజ్యాంగం సవరణ ద్వారా ప్రివీపర్సుల రద్దుకు ఓటర్లు బ్రహ్మాండమైన మెజారిటీతో ఆమోదం తెలిపిన తరువాత ప్రభుత్వం బిల్లుకు స్వతంత్ర పార్టీ సభ్యులు అభ్యంతరం తెలపరాదని ఆచార్య రంగా అన్నారు.

ప్రివీపర్సుల రద్దుకు ప్రభుత్వం ప్రవేశపెట్టబోవున్న బిల్లును గురించి పత్రికా విలేకరులు ప్రస్తావించగా ఆచార్య రంగా పైవిధంగా వ్యాఖ్యానించారు.

నిజమైన ప్రజాస్వామ్యవాదులుగా ప్రతిపక్ష పార్టీలవారు ఓటర్ల అభిప్రాయాన్ని మన్నించవలసి వున్నదని ఆయన అన్నారు.

ఆంధ్రకేసరి శత జయంత్యుత్సవాలు

ఆంధ్రకేసరి ప్రకాశం శత జయంత్యుత్సవాల నిర్వహణకోసం రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల గ్రాంటు ఇచ్చినందుకు శ్రీ రంగా హర్షం వ్యక్తపరచారు.

గవర్నర్ అధ్యక్షతన రాజకీయాలతో సంబంధంలేకుండా అన్ని పార్టీల ప్రాతినిధ్యంతో శత జయంత్యుత్సవం కమిటీని నియమించాలని ఆయన సూచించారు.

స్మారక తపాలా బిళ్ళలు, స్మారక సంపుటాలు ప్రచురించడంలోను, ఢిల్లీలో ఉత్సవం చేయడంలోను కేంద్ర ప్రభుత్వం సహకారాన్ని తీసుకోవాలని ఆయన అన్నారు.

జిల్లా స్థాయిలో జయంత్యుత్సవాలు జరపడానికి జిల్లా కలెక్టర్లు, లేదా పరిషత్ చైర్మన్ అధ్యక్షతన జిల్లా కమిటీలను నియమించాలని, పేదలకు జరపాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాల ఎగుమతి

సెనేటర్ సిమింగ్టన్ విజ్ఞప్తి

వాషింగ్టన్, జులై 24— ఆయుధ సహాయం కొనసాగింపు వార్తలను అధికారులు ఖండిస్తున్నప్పటికి, అమెరికా ప్రభుత్వం, పాకిస్తానకు 1.5 కోట్ల డాలర్ల విలువగల ఆయుధాల ఎగుమతికి అనుమతించాలన్న ఉద్దేశంతో వున్నదని సెనేటర్ సిమింగ్టన్ చెప్పాడు.

ప్రభుత్వం ఎట్టి వివరణ లేకుండా ప్రకటనలు చేస్తున్నదని ప్రస్తుత వాస్తవాలను వెల్లడించడానికి ప్రయత్నించడం లేదని ఆయన నిన్న సెనెట్‌లో మాట్లాడుతూ చెప్పారు.

ఇనికాక ఇంకా నౌకలను నిలవని ఆయుధాలు కొటిరూపాయలు నిల్వగలని ఎగుమతికి సిద్ధంగా వున్నాయని ఆయన చెప్పారు.

ఆయుధాలను పంపుటలను జరిగినట్టు వార్తలు చెప్పు.

బంగ్లా శరణార్థులకు జపాన్ రెడ్‌క్రాస్ సంస్థ సహాయం

కలకత్తా, జులై 24— బంగ్లాదేశ్ శరణార్థుల సహాయార్థం జపాన్ రెడ్‌క్రాస్ సంస్థ ఇచ్చిన ఆసుపత్రులు, పాలపొడి, దుప్పట్లు, వస్త్రాలు, మందులతో ఎయిర్ ఇండియా విమానం నిన్న ఇక్కడికి వచ్చింది.

జపాన్ రెడ్ క్రాస్ సంస్థ 40 టీపులను సంపాదించింది. వాటిలో మొదటి దానిని అరింటిని పంపించింది.

మిగిలిన మున్నుయినారిగింటిలోను 18 టీపులు టోక్యోనుంచి విమానంలో ఆగస్టు మొదటి వారంలోను, మిగిలిన 16 జీపులను ఆగస్టు చివరివారికి ఇక్కడకు ఓడలో పంపిస్తారు.

న్యూయార్క్‌లో తూర్పుబెంగాల్ పౌరుల ప్రదర్శనలు

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధసహాయం పట్ల నిరసన

న్యూయార్క్, జులై 24— తూర్పు బెంగాల్‌కు చెందిన వందలమంది, పశ్చిమ పాకిస్తాన్ సైనిక దళాలకు అయుధాలు, మందులు తీసుకుని వెళ్ళే నౌక ఉనికిపట్ల నిరసనగా దర్శనంపు జరిపారు.

అనంతరం ప్రదర్శనలు జరిపారని పోలీసులు చెప్పారు.

ఆందోళనలేవీ సంఘటనలు జరిగినట్టు వార్తలు లేవు.

రేడియోలో వ్యాపార ప్రకటనలు

సాలీనా మూడుకోట్ల ఆదాయం వస్తున్నట్టు సేల్స్ డైరెక్టర్ శ్రీ నాయర్ వెలడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జులై 24— వ్యాపార ప్రకటనలవల్ల రేడియో సంస్థకు సాలీనా మూడు కోట్ల రూపాయలు వస్తుందని, ఈ సంవత్సరం అది నాలుగు కోట్ల రూపాయలకు పెరగగలదని కమ్యూనిటీ బ్రాడ్‌కాస్టింగ్ సర్వీస్ సేల్స్ డైరెక్టర్ శ్రీ జి. ఎస్. నాయర్ నేడు ఇక్కడ తెలియజేశారు.

వ్యాపార ప్రకటనలు ప్రప్రథమంగా బొంబాయిలో 1967 వ సంవత్సరంలో ప్రారంభించబడినవి. ఇప్పటికీ వ్యాపార ప్రకటనలకు గిరాకీ హెచ్చుగా వున్నదని అన్నారు. బొంబాయి ప్రాంతంలో పదిలక్షల రేడియో పెట్టె కలవని అనుదినం 50 లక్షలమంది శ్రోతలు వివిధభారతి కార్యక్రమాలను వింటున్నారని ఆయన అన్నారు.

వ్యాపార ప్రకటనల వల్ల రేడియో శ్రోతలలో అసహనైశాతంమంది కుతూహలంతో వింటున్నారని అన్నారు. పత్రికా ప్రకటనలకు, రేడియో ప్రకటనలకు ఎక్కడా పోలిక వుండదని అన్నారు ఆకాశవాణికి ధన్యవాదమే ముఖ్య ఆశయంకాదని. ప్రకటనలతోపాటు వీనులకు విందైన సంగీతాన్ని కూడా అందచేయడం జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు.

మూడు నెలల నుంచి విజయవాడ, హైదరాబాద్ స్టేషన్లనుంచి వ్యాపార ప్రకటనలు ప్రసారంచేస్తున్నామని, అవి ప్రజలను ఆకట్టుకున్నాయి. లేదా అనే విషయాన్ని తెలుసుకోవడానికి పద్ధామని అన్నారు. శ్రోతలు కార్యక్రమంలో మార్పులు, చేర్పులను సూచిస్తే వాటికి తగు ప్రాధాన్యమివ్వగలమని అన్నారు.

సమావేశంలో కమ్యూనిటీ బ్రాడ్‌కాస్టింగ్ సర్వీస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎస్. ఎన్. మూర్తి కూడా పాల్గొన్నారు.

వ్యాపార ప్రకటనలలో తెలుగు సాహిత్యానికి సంబంధించిన పాటలు వుండడం అవసరమని. ఎక్కువమందిని విచారించడానికి అనువుగా శక్తివంతమైన ట్రాన్సిమిటర్‌ను నెలకొల్పడం అవసరమని సమావేశంలో పాల్గొన్నవారు తెలియజేశారు.

తొలుత విజయవాడ రేడియో సేల్స్ డైరెక్టర్ శ్రీ వి. రజనీకాంతరావు స్వాగతం చెప్పారు.

తమిళనాడు ప్రభుత్వం దక్షిణ పెన్నానది మీద ఆనకట్టను నిర్మించిన పథకంలో తమ రాష్ట్రంలోనే దాదాపు 25 ఎకరాల భూమి నీట మునిగిపోగలదని అందనా వేసినట్టు మైసూరు ప్రభుత్వానికి అందజేసిన ఇంజనీర్ల నివేదికలు పేర్కొన్నాయి.

మావో నినాదంతో పాఠాలు ప్రారంభం

చైనీస్ స్కూల్స్‌లో బోధనా కార్యక్రమం

మాస్కో, జులై 24—"చైర్మన్ మావో చిరకాలం వర్ధిల్లగాక" అన్న నినాదం నేర్పిన తరువాతనే చైనీస్ పిల్లలకు అక్షర క్రమం నేర్పుతున్నారు.

చైనాలో కొత్తగా ప్రచురించబడిన పాఠ్యగ్రంథాలలో ఇటువంటి విధానం అవలంబిస్తున్నారని పోలెండ్ వార్తాపత్రిక ఒకటి వెల్లడించింది.

మావో నినాదం తరువాత చైనీస్ కమ్యూనిస్టు పార్టీ తొమ్మిదవ మహాసభలలో లిన్ పియావో ప్రసంగంనుంచి కొన్ని భాగాలను గ్రంథాలలో ప్రచురించారని తెలుస్తున్నది.

చెరకుకు సరసమైన ధర నిర్ణయం

అఖిల భారత సంస్థ చైర్మన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ జులై 24—చెరకుకు సరసమైన ధరను నిర్ణయించాలని భారత చెరకు అభివృద్ధి మండలి చైర్మన్ శ్రీ వీరేంద్ర మిశ్ర నేడు విజ్ఞప్తి చేశారు.

వ్యాపారులనుంచి ఎందదార ఫ్యాక్టరీలు తీసుకొనే అడ్వాన్స్‌లో ముందుగా చెరకు రైతులకు చెల్లింపులు అవకాశం కలిగిస్తూ చట్టాన్ని సవరించాలని ఆయన అన్నారు.

భారత చెరకు అభివృద్ధి మండలి సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, చెరకు రైతులకు పెట్టుబడికి తగినట్లు లాభాలు రావడం లేదని, అందుచేత వారు అసంతృప్తితో వున్నారని అన్నారు.

100 మంది పాక్ సైనికుల వధ

అగర్తలా, జులై 24 — రంగపూర్, హబిగంజ్ రంగాలలో ఇటీవల గెరిల్లాల చర్యలలో దాదాపు వందమంది పాకిస్తాన్ సైనికులు మరణించారు.

బరిసిరంగంలో జరిగిన సంఘర్షణలో పదకొండుమంది పాకిస్తాన్ సైనికులు మరణించారు.

రర్లాడ్, జులై 24— మాహీనదిలో నిన్న రాత్రి కొట్టుకుపోయిన ట్రక్కులో వున్న 26 మందిలో 14 మంది ప్రతికి ఒడ్డుకు చేరుకున్నారని దస్పూరా కలెక్టర్ శ్రీ ఇంద్ర అన్న నిన్న పాయంత్రం తెలియజేశారు.

వర్గీకృత ప్రకటనలు

కనిపించుటలేదు

వర్కరనేని కృష్ణమూర్తి, వయస్సు 50 సం॥రం, దామనచాయ, కోలముఖం, కొంచెం బక్కపలచగావుంటాడు. ఎత్తు 5'-8" 9-7-71 తేదీన ఇంటుమిల్లు ఆంధ్ర బ్యాంకుకు వెళ్ళి అక్కడ నుంచి తిరిగి రాలేదు. ఆచూకీ తెల్పిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.

వర్కరనేని రామకృష్ణయ్య, కృష్ణవేణి వయా ఇంటుమిల్లి, ఐందరు బాలూకా. కృష్ణాజిల్లా.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది యేమనగా: మాలో 1వ వారికి అవివాహిత పుత్రుడొకడున్నాడు. రెండవవారికి ఇద్దరు కుమార్తెలున్నారు. అయిన నన్నపనేని రోహిణీనాథ్ బాబు కుటుంబాన్ని గురించి, తన జీవితకాలము- పల ఏలాటి అన్యాక్రాంతములు చేయకుండా వచ్చే అయివేజు అంతయు, మా కుటుంబమునకు ఉపయోగించులాగున యున్నూ, ఇకముందు అప్పిని తాను ఒక్కడే ఏ విధమైన అన్యాక్రాంతములు చేయకుండాయుండులాగునయున్నూ, తాను ఒక్కడే చేసిన అన్యాక్రాంతములు చెల్లకుండాయుండులాగునయున్నూ, యెట్టి బాకీలు చేయకుండాయుండులాగునయున్నూ వగయిరా షరతులతో ది 17-9-70 న క్రమమైన వ్రాస్తి రెజిస్టరు చెంటు దస్తావేజును మా పేర వ్రాయించి యిచ్చియున్నాడు.

మరల ఇప్పుడు పదవ రోహిణీనాథ్ బాబు దుర్వ్యసనములకు లొంగి లోకంవద్ద తక్కువ మొత్తములు తీసుకొని, హెచ్చు మొత్తములకు ప్రాంసరీ నోట్లు వ్రాయుచున్నట్లు మాకు తెలియవచ్చినది. మా కుటుంబమునకు అప్పులు చేయవలసిన అవసరము లేదు. కాబట్టి మొత్తరకు తెలియజేయునది యేమనగా. నేడు రోహిణీనాథ్ బాబుచేత ఎట్టి ప్రాంసరీ నోటా, యొగ్రిమెంట్లు వగైరా ఎవరికాగితములు వ్రాయించుకొన్నప్పటికీన్నీ అవి మావీర వ్రాయించి ఇచ్చిన సెటిల్‌మెంటు అస్తి రద్దుచేసినవని బండితంగా తెలుపబడినది. ఇట్లు,

1. నన్నపనేని అంజనేయులు మైనరై నందున గార్డియన్ తల్లి అన్నపూర్ణమ్మ.
2. నన్నపనేని అన్నపూర్ణమ్మ. అయితా నగర్, తెనాలి.

రేపల్లె తాలూకాలో బస్తా వడ్ల ధర 58కి పెరుగుదల

కొత్తగా వేసిన పైర్లకు తాటాకు తెగులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) రేపల్లె, జులై 25— రేపల్లె తాలూకాలో వడ్ల ధర బస్తా రు. 58 కి చేరుకున్నది కిలో బియ్యం ధర రు 1-30 పలకడంతో పేద, మధ్యతరగతి ప్రజలు గిజగిజలాడిపోతున్నారు.

ఎస్. జి. ఓ.ల సమ్మె సందర్భంలో అవర్ సేవ చేసినందుకు కృష్ణాజిల్లా పోలీసు మేజరింటెండెంట్ చే అయన్న అవార్డును పొందిన హోమ్‌గార్డ్స్ కంపెనీ కమాండర్ శ్రీ బి. దేవరాజ్

వడ్ల ధర ఇంతగా ఇటీవలి సంవత్సరాలలో ఎన్నడు లేదు.

రెక్కలమీద ఆధారపడే పేద, మధ్య తరగతి ప్రజలు ఆకాశాన్నంటే ఈ ధరలకు ఆందోళన చెందుతున్నారు.

ధరలు ఇంకా పెరుగుతాయనే పుకార్లు బాగావుండంతో భవిష్యత్తును ఊహించలేక సామాన్య వ్యక్తులు తికమకలుపడుతున్నారు.

కోఆపరేటివ్ మిల్లులో ధాన్యం నిలవ లేదు.

ఎ కొద్దిమంది వ్యాపారుల వద్దనో విన్నా రైతులు ఎక్కువలాభం పంటను కల్లాలలోనే అమ్మేసుకొన్నారు.

ఇదే పరిస్థితి ఇంకా కొనసాగితే ధరలు ఇంకా పెరిగే అవకాశాలు ఎక్కువగా కనవస్తున్నాయి.

"హిస్పా" తెగులు

ఈ తాలూకాలో ముదురుపట్టు నాటిన మూలలో "హిస్పా" తెగులు అధికమైంది. దాలబాగం పైర్లు దెబ్బతిన్నాయి.

రేపల్లె ఎల్లసిట సమితి ప్రాంతాలలో గల మూలలో సగం ఎరియాకు పైగా "హిస్పా" తెగులు తగిలినది.

ఎంతో వ్యయప్రయాసలకు లోనై నాటిన మూలలో వరిపైరుకు తెగులు తగలడంతో రైతులు నిరుత్సాహంగా వున్నారు. డబ్బు ఖర్చుపెట్టి మందులు కొట్టంటే పరిస్థితిలో దూడ రైతులు లేరు.

ఇట్టి పరిస్థితిలో ప్రభుత్వంవారు రైతులకు మందులు, ఎరువులు ఋణం రూపేణా కాని, సబ్సిడీరూపేణా కాని సహాయంచేసి, ఈ తెగులు వారణకు పత్తపడే ప్రయత్నం ఒకయడం ఎంతో అవసరం

ప్రతి సంవత్సరం దాళ్వా, పారవ పంటలను వేయకుండటం ఈ తెగులు సంభవించినదని రైతులు అనుకొంటున్నారు.

గ్రామోద్యోగుల సంఘం తఫున శాసనసభకు పోటీ

ఒంగోలు జిల్లాలో నిర్ణయం

ఒంగోలు, జులై 25 — మొన్న జిల్లా గ్రామోద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం వైస్ ప్రెసిడెంట్లు శ్రీ డి. వి. సుబ్బారావు అధ్యక్షతన ఇక్కడ జరిగినది.

ఒంగోలు జిల్లా గ్రామోద్యోగుల సంఘం తరఫున జిల్లాలో ఒక నియోజకవర్గంలో వచ్చే ఉపఎన్నికలో శాసనసభకు పోటీ చేయడానికి కార్యవర్గం వారు ఏకగ్రీవంగా తీర్మానించారు.

జిల్లా గ్రామోద్యోగుల సంఘం కార్యకర్తల పోషణాలను ఒంగోలులో వచ్చే సెప్టెంబరు మొదటి వారంలో నిర్వహించడానికి వీరు నిర్ణయించారు.

గ్రామ నౌకర్లు రెవిన్యూ సమలీమద వెళ్ళి కన్నుగు అనేక నేరుపుంచి టి.ఎ.డి.ఎ లు ఇవ్వవేరనుకు పొందకమ పోరసన తెలుపుతూ వెంటనే ఇస్తేంతవలసినదిగా జిల్లా కలెక్టరును కోరుతూ కూడా తీర్మానించారు.

ప్రభుత్వం వారు జూలై పెంచిన మూడు రూపాయలు కరవుభత్యానికి వీరు తమ అసంతృప్తి ఏవి తెలుపుతూ, ఆ మూడు రూపాయలను తీసికోవలసిని గ్రామోద్యోగులను కోరారు.

అడంగుడు అరవకాలం పూర్తి చేయడానికి ఆమాంబంధి ఫారాలను సరహా చేసిన తరువాత 30 రోజులు గడువు ఇస్తుందవలసినదిగా జిల్లాకలెక్టరుకు వీరువిజ్ఞప్తి చేశారు.

పొదిలి సమితి గ్రామంలో హరిజన హాస్టల్ ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంగోలు, జులై 25 — ఒంగోలు జిల్లా పొదిలి బ్లాక్‌లోని పెదకట గ్రామంలోని హరిజన బాలుర హాస్టల్‌కు జిల్లా కలెక్టర్ శ్రీ కె. చంద్రయ్య ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

ఈ కార్యక్రమానికి పొదిలి సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. కాశిరెడ్డి అధ్యక్షత వహించారు.

కలెక్టర్ శ్రీచంద్రయ్య హరిజన హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు ఎంచి పిలారు.

తొలుత శ్రీ జి. లిమ్మయ్య (జిల్లా అడిషనల్ పోస్టల్ సెర్వీస్ ఆఫీసరు) అతిథులకు స్వాగతం చెప్పారు. బి. డి. ఓ. శ్రీ కె. నరసింహస్వామి వందనసమర్పణ చేశారు.

రాష్ట్ర సంక్షేమ నిధి సంస్థ

జిల్లా రాబడి

ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి సంస్థ ఒంగోలు జిల్లా శాఖ ఈ కిందివారిలో ఏర్పాటైనది. అధ్యక్షులు: ఒంగోలు కలెక్టరు, ఉపాధ్యక్షులు: జిల్లా ఎరియర్ అధ్యక్షులు.

ఒంగోలులో కమ్యూనిటీ కోఆపరేటివ్ సొసైటీకి భవనం నిర్మించడానికి జిల్లా సంక్షేమం కమిటీ ఇటీవల జరిగిన కమిటీ సమావేశంలో నిర్ణయించింది.

మదనూరులో లైబ్రరికి శంకుస్థాపన

ఒంగోలు సమితి బ్లాక్‌లోని మదనూరు గ్రామంలో ఎరిమెంటరీ స్కూలు భవనానికి ఇటీలం శంకుస్థాపన జరిగింది. మదనూరు నాయుడుపాలెంలో కొత్తగా ఏర్పాటైన ఎలిమెంటరీ స్కూలును జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ టి వెంకటరెడ్డి ప్రారంభోత్సవంచేశారు. ఈ కార్యక్రమానికి సమితి అధ్యక్షుడు శ్రీ పోతుల చెంచయ్య అధ్యక్షత వహించారు.

పెళ్లిలో ఒంగోలు బి. డి. ఓ. శ్రీ బి వెంకట్రావు, శ్రీ సి హెచ్. లక్ష్మీపతిరాజు, శ్రీ కె సుందరరావు, శ్రీ యు కోటిరెడ్డి, శ్రీ ఎ. కోటయ్య (ఒంగోలు), శ్రీ ఎస్. శంభు ప్రసాదరెడ్డి వందన సమర్పణ కూడా.

తురకపాలెంలో హరిజన కాలనీకి ప్రారంభోత్సవం సందర్భంలో గుంటూరు బిషప్ శ్రీ ఇగ్నీషియస్ ప్రసంగిస్తున్న దృశ్యం. గుంటూరు జిల్లాకలెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నంను కూడా ఫొటోలో చూడవచ్చు

కె. సి. కెనాల్ ప్రాంతంలో రోడ్లు

పరిషత్ సమావేశంలో కలెక్టర్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, జులై 25— ఇటీవల కడప జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం జిల్లాలో వివిధ ప్రత్యేక అభివృద్ధి పథకాల అమలును సాధించిన ప్రగతిని సమీక్షించింది కడప కలెక్టర్ శ్రీ ఎస్. వి. గిరి జిల్లా అమలు జరిగిన వివిధ అభివృద్ధి పథకాలు, కార్యక్రమాల గురించి, వాటిద్వారా సాధించిన అభివృద్ధిగురించి వివరించారు.

138 గ్రామాలకు విద్యుత్ శక్తి సౌకర్యం కల్పించడానికి కృషి జరుగుతున్నదని, ఇంతవరకు 96 గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని ఈ సంవత్సరం మరి 42 గ్రామాలకు విద్యుత్ శక్తి సరఫరా చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ఎలక్ట్రిఫికేషన్ కాంట్రాక్టర్ ద్వారా ఇరిగేషన్ పథకాల అమలుకు జరిగిన కృషిని ఆయన ప్రస్తావించి, ఇరిగేషన్ పథకాలను అమలుకు తీసుకోవడం జరిగిందని వీటిలో మూడు సంవింగ్ స్కీమ్‌లు వున్నాయని అన్నారు. వీటిక్రింద ఒక కొత్త చెరువును త్రవ్వడం జరుగుతుందని, ఒక కాలువను త్రవ్వడం కార్యక్రమాన్ని అమలుకు తీసుకోవడం జరిగిందని, వీటి అమలుకు తొమ్మిది లక్షల 35 వేల రూపాయలు అప్పు అవుతుందని అందవా వేసినట్లు ఆయన తెలిపారు.

ఈ కాలువ త్రవ్వకంవల్ల సుమారు వెయ్యి ఎకరాలకు నీటివసతి లభిస్తుందని, కాలువ త్రవ్వకం కార్యక్రమం త్వరలో ప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. కడప జిల్లా ఎరిపత్తు సమావేశానికి పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఆర్. సూర్యనారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. కె. సి. కెనాల్ ఆయకట్టు ప్రాంతానికి రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించడానికి 12 లక్షల 50 వేల రూపాయల ఖర్చుతో 20 రోడ్ వర్క్స్ పథకాలను అమలుకు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ శ్రీ ఎస్. వి. గిరి పేర్కొన్నారు. సైదుపురంలోని పాల శీతలీకరణ కేంద్రాన్ని 16 లక్షల రూపాయల ఖర్చుతో అభివృద్ధిచేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

రాయలసీమ అభివృద్ధి బోర్డు పథకాలు పథకాలకు మూడు లక్షలు. జిల్లాపరిషత్తు రోడ్లకు అయిదు లక్షలు. వ్యవసాయ పథకాలకు లక్ష రూపాయలు, కొత్త హైస్కూళ్లు భవనాలకు మూడు లక్షలు. పరిశ్రమలకు రెండు లక్షలు, మహిళా సంక్షేమం పథకాలకు లక్ష 70 వేలు. సాంఘిక సంక్షేమం గిరిజన సంక్షేమం పథకాలకు నాలుగు లక్షల 75 వేలరూపాయలను మంజూరుచేసినదని. ఈ మొత్తాలను పూర్తిగా ఖర్చు పెట్టడం జరిగిందని ఆయన చెప్పారు.

హరిజనులకు గృహవసతి కల్పించడానికి వెయ్యి ఇళ్లను నిర్మించే కార్యక్రమం అమలుకు తీసుకోవడం జరిగింది. ఇది ఇళ్లవారీగా అమలుజరుగుతుందని జిల్లా కలెక్టరు సమావేశానికి తెలియచేశారు.

గ్రామీణ మంచినీటి సరఫరా పథకం, పన్నకారు రైతుల అభివృద్ధి ఏజెన్సీ పథకం వివరాలను, వాటి లక్ష్యాలను వివరించారు. తొలుత శ్రీయుతుడు రాజగోపాల్ రెడ్డి, రత్నసభాపతి, టి. పుల్లారెడ్డి, సి. కె. రామకృష్ణారెడ్డి ప్రసంగిస్తూ జిల్లాలో ఎస్ ఎస్. డి. ఎ. స్కీమ్ వివరాలను, వాటి అమలుకు సంబంధించిన సమాచారాన్ని తెలుపవలసినదిగా కలెక్టర్‌ను కోరారు.

వీ డబ్ల్యు. డి. రోడ్లు భవనాలు, విద్యుత్ శక్తి జిల్లా పరిషత్తు ఎగిక్యూటివ్ ఇంజినీర్లు కడప, ప్రొద్దుటూరులోని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా పశు వైద్యాధికారి ఆయా శాఖల ద్వారా అమలుజరిగిన అభివృద్ధి పథకాలు, వాటిద్వారా సాధించిన ప్రగతిని వివరించారు.

కడపలో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ జిల్లా పరిషత్ సమావేశం ఒక తీర్మానం చేసింది.

సుద్రాను సమితానగల ఎన్నూర్‌లో నౌకల ఇంజనులను ఉత్పత్తిచేసే కర్మాగారాన్ని నెలకొల్పడానికి అనుమతింపవలసిందిగా ఇండియా ప్రభుత్వాన్ని కోరినట్టు తమిళనాడు అసెంబ్లీలో మంత్రిజి శ్రీమతి సత్యవాణిముత్తు తెలియజేశారు.

కాకినాడలో ఆర్టిస్టు సెల్ ఏర్పాటు

కాకినాడ, జులై 25— కాకినాడ సాంస్కృతిక సమాఖ్యకు చెందిన కళాకారుల (ఆర్టిస్టు సెల్) విభాగానికి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ కె. కొండలరావు ఈ నెల 18న ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి శ్రీ జి. రామకృష్ణయ్య అధ్యక్షత వహించారు.

ఆర్టిస్టుసెల్ శ్రీ బి. వి. నరసింహారావు సంస్థ లక్ష్యాలు, ఆశయాలు వివరించారు. తొలుత కార్యదర్శి శ్రీ ఎ రజాక్ ముఖ్య అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ జి. ప్రభాకర్ వందన సమర్పణ చేశారు.

కాకినాడలో పి. జి. కోర్సుల ఏర్పాటుకై విజ్ఞప్తి

స్థానిక రోటరీ, లయన్స్ క్లబ్బులు, ఆంధ్ర క్లబ్బుల తరఫున రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ బి. ప్రతాప్ రెడ్డికి సమర్పించిన విజ్ఞాపన పత్రాలలో కాకినాడ ఏ ఆర్. కాలేజీలో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు ఏర్పాటు అయ్యేటట్లు చూడవలసిందని కోరారు.

మహిళా విద్యాసంస్థ తరఫున ఒక ప్రతినిధి బృందం విద్యాశాఖ డైరెక్టరును కలుసుకుని, నాలిక అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా కళాశాలలో కనీసం కొన్ని ఇంగ్లీషు మీడియం సెక్షను అయినా వుండేటట్టు చూడవలసిందని కోరారు.

లారీ ప్రమాదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంగోలు, జులై 25— ఇక్కడకు సమీపమున వాడుగల మైదురాయివద్ద ఏలుగుండ పాలు గ్రామంవద్ద ఒక లారీ చెట్లుకు ఢీకొనగా లారీ డ్రైవరు అక్కడికక్కడనే మరణించాడు.

వెనుకబడిన తరగతుల విద్యార్థుల రాష్ట్ర సదస్సు

హైదరాబాద్, జులై 25 — వెనుకబడిన తరగతుల విద్యార్థుల రాష్ట్ర సదస్సు ఆగస్టు ఎనిమిదవ తేదీన ఇక్కడి సరోజినీదేవి హాలులో జరుగుతుంది. సదస్సుకు గవర్నరు శ్రీ ఇందూభాయ్ దేశాయ్ ప్రారంభోత్సవం చేస్తారు.

వెనుకబడిన తరగతుల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సదస్సులో ఎత్తిచూపించి, వెనుకబడిన తరగతుల విద్యార్థుల సౌకర్యాలు మరింత విస్తృతంగాను, ఆదేశ పూర్వకంగాను వుండేటట్లు తగిన రాజ్యాంగ సవరణ తీసుకురావడానికి ప్రభుత్వంపై వత్తిడి తెచ్చుకొచ్చేందుకు తీసుకోవలసిన చర్యల గురించి చర్చిస్తారు.

గుంటూరు : నల్లపాటి పంచాయతీ

సమితి అధ్యక్షులు శ్రీ నల్లపనేని కోటేశ్వరరావు, క్షమితి సభ్యులు కలసి బంగాలీ శరణార్థుల సహాయనిధికి రు. 479 ల డ్రాఫ్టును కలెక్టరేట్ వెల్ఫేర్ ఆఫీసరు శ్రీ కె. హార్వాలు విద్యాశాఖ జిల్లాకలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నంగారికి మొన్న అందించారు.

శరణార్థులకు గూడెంవద్ద శిబిరం

పరిసర గ్రామాల ప్రజల నిరసన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం జులై 25—కొడుప్రోలు-తాడేపల్లిగూడెం మధ్యగల విమానాశ్రయం కాలువ భూములలో బంగ్లాదేశ్ శరణార్థుల శిబిరాన్ని నెలకొల్పే సంకల్పాన్ని కొడుప్రోలు కుంటనప్పా గ్రామాల ప్రజలు వ్యతిరేకిస్తున్నట్టు ఆ గ్రామాల పంచాయతీలు తీర్మానించినట్టు సర్వత్రా తెలియవచ్చింది.

తాడేపల్లిగూడెం పౌరులుకూడా ఇదే అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

విద్యావంత వర్తకుల ధరలు పెరగడమే కాకుండా పట్టణంలో శాంతి భద్రతలు క్షీణించగలవని పౌరులు భయపడుతున్నారు.

ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా శరణార్థులకు పునరావాసం కల్పించవలసిందని రాష్ట్రంపై కేంద్రం వత్తిడిచేస్తున్నదని కొందరు భావిస్తున్నారు.

శరణార్థులకు ఆయుధాలు ఇచ్చి వారిని తిరిగి బంగ్లాదేశ్‌కు పంపించడం మంచిదని కూడా భావిస్తున్నారు.

శరణార్థులకు పునరావాసం కల్పించనున్నదృష్ట్యా స్థానికులకు వ్యాధి నిరోధక ఇంజక్షనులు, టీకాలు, మందులు ఇస్తున్నారు.

"విద్యాబోర్డులను ఏర్పాటు చేయాలి"

రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యవర్గం విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 25— ఎస్.జి.టి.ల ఉపాధ్యాయుల సమ్మెను అయ్యవదంగా నడపడంలో జె.పి.ఇ విఫలమైనదని ఇటీవల ఇక్కడ రెండు రోజులపాటు జరిగిన రాష్ట్ర ప్రాథమిక ఉపాధ్యాయుల సమాఖ్య కార్యవర్గ సమావేశం అభిప్రాయపడింది సారధ్య సంఘం నుంచి శ్రీ రామకృష్ణయ్య రాజీనామా ఇచ్చినందుకు అభినందించింది.

నవి జిల్లాలకు చెందిన 30 మంది ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

తొలుత శ్రీ సింగరాజు రామకృష్ణయ్య ఇటీవల జరిగిన సమ్మె పరిస్థితి సమీక్షించారు.

ఉద్యోగులందరికీ సమ్మెకాలానికి వేతనాలు చెల్లించాలని, కేసులను ఉపసంహరించాలని, పట్టిన ఉద్యోగులను ఉపసంహరించుకోవాలని కార్యవర్గం చేసిన తీర్మానంలో కోరారు.

కొఠారి కమిషన్ సూచించినట్టుగా పట్టణ ప్రాంతాలలో సబ్బాయిస్టులకు విద్యను అప్పగించాలని కోరారు.

సమ్మె సందర్భంలో చనిపోయినవారి స్మృతికి కమిటీ ప్రత్యేకంగా సమర్పించింది. ఇటీవల రోడ్డు ఎరిగోదనకు మృతిచెందిన సోమిమెట్ రోడ్డు యాతికుల స్మృతికి కూడా ప్రత్యేకంగా సమర్పించింది.

సంఘ అధ్యక్షులు శ్రీ మాడ్డు బాల కృష్ణమ్మను వెంటనే విడుదల చేయమని కోరారు.

సమావేశానికి శ్రీ పి. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

విద్యార్థుల కథలు

విశాఖపట్టణంలో ఆవిష్కరణ

విశాఖపట్టణం, జులై 25—18వ తేదీన ఇక్కడి "పోస్టు ఎంప్లాయీస్ యూనియన్" ఆఫీసులో "విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్" వారు ప్రచురించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థి రచయితల సంఘంవారి రెండవ కథల సంపుటి "విద్యార్థి కథా సాహితి"ని శ్రీ కాళీపట్నం రామారావు ఆవిష్కరించారు.

డాక్టరు తూమాటి దోణప్ప పథకు అధ్యక్షత వహిస్తూ, ఈనాటి విద్యార్థుల రచనలలో హేతువాదం నాటు చేసుకోవడం, భావలో శిల్పంలో నాణ్యత కనిపించడం ముదావహమన్నారు.

శ్రీ దాసో కథలను సమీక్షిస్తూ ఈ యువ కథకులు వర్తమానంలో జీవిస్తూ మంచి భవిష్యత్తు కోసం ఎదురు చూస్తున్నారన్నారు.

ప్రొఫెసరు వేణుగోపాలరావు, డాక్టరు ముళ్ళపూడి సుబ్బారావు, శ్రీ అంగర వెంకట కృష్ణారావు ప్రభృతులు విద్యార్థి రచయితలకు తమ సంతోషాన్ని తెలియజేశారు. పంపిణీ సభ్యుడు శ్రీ విజయ దిల్లారేయ కర్మ తమ స్వీయ కవితను చదివారు.

సంఘం అధ్యక్షులు శ్రీ పైడిపాల విద్యార్థి రచయితల సంఘం కార్యకలాపాలను వివరించారు. శ్రీ ఎస్. ఎస్. ప్రకాశరావు వందన సమర్పణ చేశారు.

కాకినాడలో శ్రీ జ్ఞానానంద కవి 50వ జన్మదినోత్సవం

కాకినాడ, జులై 25 — స్థానిక పురపాలకమందిరంలో శ్రీ జ్ఞానానందకవి 50 వ జన్మదినోత్సవం సభ సాహిత్య కళాపీఠం ఆధ్వర్యాన జరిగినది.

సభకు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ జి రామకృష్ణయ్య అధ్యక్షత వహించారు. శ్రీ పాశం నరయ్య స్వాగతం పలికారు.

శ్రీ జ్ఞానానందకవి కవితా ప్రతిభను ప్రశంసిస్తూ సర్వశ్రీ భావం అప్పలదాసులు, ఎస్. వేంకటస్వామినాయుడు, రాపాక ఏకాంబరాచార్యులు, దంతులూరి సుబ్బరాజు, బత్తుల రామారావు, కామ్ద్రవత్య నారాయణవర్మ ప్రభృతులు మాట్లాడారు.

సాహిత్య కళాపీఠం తరఫున శ్రీ గుమ్మలూరి సత్యనారాయణ కవికి దుశ్శాలువను సమర్పించారు.

కార్యదర్శి శ్రీ మారెళ్ళ కేశవరావు వందన సమర్పణతో సభ ముగిసినది.

పల్లెలు బస్తీలు

అమలాపురం : ముమ్మిడివరం తాలూకా కేశనకుర్రులో శ్రీ మేడు భోమయ్యగారు దుర్యోధన్తి రచించిన "శ్రీ వెంకటాచల మహాత్మ్యము" గ్రంథాన్ని శ్రీ పళ్ళపిళ్ళ వేంకటేశ్వరకవి ఇటీవల ఆవిష్కరించారు. సభకు శ్రీ ఆకొండి రామస్వామి అధ్యక్షత వహించారు. శ్రీ ఆకొండి సత్యనారాయణశాస్త్రి కృతికర్తను సన్మానించారు. శ్రీ బండపల్లి సూర్యనారాయణశాస్త్రి వందనసమర్పణం చేశారు.

శ్రీకాకుళం : శ్రీకాకుళంజిల్లా పొన్నూరి తాలూకాలోని ఎది చేల ఎకరాల ఆయిల్ పామ్ పథకాన్ని రచించిన 20 వ తేదీ నుంచి సమాచార శాఖ యూరియాయిల్లదం వారు భద్రపరచినది. రోజుకు 500 ఎకరాల చొప్పున యూరియా చల్లడం జరుగుచున్నది. విమానం ద్వారా యూరియా ఎరువులకు అయ్యే ఖర్చునంతా కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ అప్పల నరసయ్య తెలియచేశారు.

ఆళ్ళగడ్డ : దారికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ డి. సుబ్బన్న ఎదీ విరమణచేసిన సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కలసి వీడ్కోలు సభ జరిపారు. శ్రీమతి వెంకటసుబ్బమ్మ, శ్రీమతి బట్టి తదితరులు మాట్లాడారు.

జమ్మికుంట : హనుమకొండ తాలూకా జమ్మికుంట అదర్శ కళాశాల విద్యార్థిసంఘం ఎన్నికలు ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగాయి. అధ్యక్షులుగా శ్రీ కె. మోహనరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ వి. వాసుదేవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎం. శ్రీరాములు, సహాయకార్యదర్శిగా శ్రీ కె. రాజేశ్వరరావు, అదనపు సహాయకార్యదర్శిగా శ్రీ ఎ. శేషరావు, విజ్ఞానశాస్త్ర కార్యదర్శిగా శ్రీ జి ప్రభాకరలింగం సాంస్కృతిక కార్యదర్శిగా శ్రీ మహమ్మద్ హుస్సేన్, కామర్స్ కార్యదర్శిగా శ్రీ కె. కె. వెంకటరెడ్డి ఎన్నికయారు.

కొయ్యలగూడెం : జిల్లా ఎరిదట్టు హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ పి హెచ్ జాన్ రావు పదవీ విరమణ అయిన సందర్భంగా కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ టి విశ్వనాథం అధ్యక్షతన మొన్న వీడ్కోలుసభ జరిగినది.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాల అమలుకు విశాఖజిల్లా ఎన్నిక

—జిల్లా వైద్యాధికారి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, జులై 25 — సెప్టెంబరు మాసంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం విశాఖ జిల్లాను కేంద్రంగా ఎన్నిక చేసినట్టు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టరు ఎస్. శ్రీరాములు నన్ను ఇక్కడ జరిగిన జిల్లా వైద్యులసభలో తెలియచేశారు.

తెనాలి పంచాయతీ సమితి అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ దాసరి శివగంగాధరశర్మ మౌళీశ్వరరావు

సెప్టెంబరు మాసంలో విశాఖ జిల్లాలో 16 వేల స్టెరైలైజేషను చేయాలన్న లక్ష్యాన్ని పెట్టుకుంటడం జరిగిందని ఆయన చెప్పారు. జిల్లాలోని 67 ఆసుపత్రులలోను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోను ఇ. ఎన్. టి. ఆసుపత్రులలోను తదితర ఆసుపత్రులలోను లో ఈ చికిత్సలు కొనసాగుతాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పేర్కొన్నారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాల నిర్వహణకు జిల్లాలోని వివిధ ప్రాంతాలలో చిన్న చిన్న చికిత్సా శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ శిబిరాలను వైద్యాధికారులు నిర్వహిస్తారని అన్నారు. ట్యూబెక్టమీ కేసులను చూడాడానికి చేస్తున్న ఏర్పాట్లను ఆయన వివరించారు.

కుటుంబ నియంత్రణ చికిత్సా కార్యక్రమాలలో పాల్గొనే వైద్యులకు శిక్షణనివ్వడం గ్రామాధికారులకు సర్పంచులకు సమితుల విస్తరణాధికారులకు గ్రామసేవకులకు ఉపాధ్యాయులకు ఉత్తేజాలు ఇవ్వడం జరిగిందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరాములు చెప్పారు. వారు ఈ కార్యక్రమాలకు రోహణం చేసేటట్లు చూడవలసిందని వన్. భీమవరం, పట్నం గోదావరి జిల్లాకు సమితుల అధ్యక్షులను, బి. డి. ఓ. లను కోరడం జరిగిందన్నారు.

కేరళ, నిర్వాసితుల శిబిరాలలో ఈ సంవత్సరం ప్రారంభంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు అమలుకు తీసుకొన్న చర్యలను ప్రస్తావించి ఎర్నాకుళం జిల్లాలో ఒక నెలరోజులపాటు ఈ కార్యక్రమం భారీ ఎత్తున కొనసాగిందనడానికి ఒక శిబిరాన్ని నిర్వహించారని అయన చెప్పారు. ఆ శిబిరంలో నెల రోజులపాటు జరిగిన కృషిని వివరించారు.

ఎర్నాకుళంలో కొనసాగినశిబిరాలన్నిటిలో ఆంధ్రప్రదేశ్ శిబిరాలు ఉత్తమంగా రాష్ట్రప్రభుత్వం మెచ్చుకుందని అన్నారు. ఈశిబిరాల నిర్వహణకు ఎన్నిక చేసిన కొన్ని జిల్లాలలో విశాఖపట్నం జిల్లా ఒకటి అని ఆయన తెలిపారు. జిల్లా వైద్యాధికారి (కుటుంబ నియంత్రణ విభాగం) డాక్టర్ బి. రామమూర్తి మాట్లాడుతూ జూన్ నెలలో విశాఖ జిల్లాలో కొనసాగిన కృషిని వివరించారు.

భీమవరంలో సినిమా పాటల పోటీలు

భీమవరం, జులై 25— భీమవరం పిక్చర్స్ ఆధ్వర్యాన ఆగస్టు 15 వ తేదీన పాటల పోటీలు జరుగుతాయి. మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ నంబన తుంద్రశేఖరరావు అధ్యక్షతన బహుమతి ప్రదానోత్సవం జరుగును. ప్రవేశరుసుము రెండు రూపాయలు. ఎమ్. ఓ. ద్వారా పంపవచ్చును. వివరాలకు శ్రీ భవిత్రోలు మధుసూదనరావు, జనరల్ సెక్రటరీ, పిఠాపురం పిక్చర్స్ అసోసియేషన్, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లాకు కోరవలసిన చిరునామా.

శుభాకాంక్షలు

శ్రీ కె. తిరుమలరావు

ప్రొ ప్రయివేటు

జయలక్ష్మి పబ్లిషర్స్,

ఏజయవాడ

ప్రపంచపర్యటన విజయవంతంగా ముగించిన సందర్భంలో

శుభాభినందనలు

ఇట్లు,

డా॥ పి. కోటేశ్వరరావు,

బి. ఎస్సి., ఎం.బి.బి.ఎస్., ఎం.డి., ఎఫ్. ఎఫ్. పి. ప్రొఫెసర్,

ఉస్మానియా మెడికల్ కాలేజి, హైద్రాబాద్.

వైద్య నిపుణుల రాక

చర్మ వ్యాధులు, ఆస్త్మా, నరముల బలహీనత నిపుణులు

మా వ్రదాన వైద్యులు డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు (ఆర్.ఎం.ఎం అండ్ ఎస్.ఎం.పి.) క్రింది కేంద్రములకు ప్రతినెల వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చ, మేహమచ్చలు, సవాసీహం, ఆస్త్మా, దగ్గు, రొమ్ముకాసం, నరముల బలహీనత, ధాతు బలహీనత, జీవిత సుఖం లేకపోవుట వెంటనే మా వైద్యులను సంప్రతించి మందులు పుచ్చుకొనండి.

పర్యటన కార్యక్రమం

సంప్రదించేవేళ : ఉ॥ 8 నుండి సా॥ 4 వరకు సంప్రతింపునకు ఫీజు రు. 3.00

ప్రతి నెల	బసచేసే ప్రదేశం
26	ఒంగోలు – హోటల్ అజీజియా, సెయింట్ రోడ్
27	నెల్లూరు – శ్రీ కొమల లాడ్జి, కె. జి. విధి
28	తిరుపతి – హోటల్ భీమాస్, రైల్వే స్టేషన్ వద్ద
29	చిత్తూరు – ఎం. ఎస్. ఆర్. లాడ్జి, హైరోడ్

Karthikeya Vaidyasalai,

PALANI, Tamil Nadu

ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు

నోటిఫికేషన్

ఆంధ్రయూనివర్శిటీ కాలేజెస్ ఆఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ, వాల్తేరు మరియు ఆంధ్ర యూనివర్శిటీ కాలేజెస్ ఆఫ్ ఇంజనీరింగ్, వాల్తేరులో బి ఫార్మ, బి ఇ. మరియు బి. టెక్ కోర్సులలో మాత్రమే ప్రవేశమునకు దరఖాస్తులు తీసుకొనుటకు తుది గడువు 2-8-1971 తేదీ వరకు పొడిగించడమైనది.

లెక్కలు మరియు ఫిజికల్ సైన్సులలో మాత్రమే ఇంటర్మీడియెట్ అభ్యర్థులు బి. ఫార్మ కోర్సులో ప

టిక్కెట్లు లేని ప్రయాణీకులు

దక్షిణమధ్య రైల్వేలో జూన్ నెలలో 12 వేల మంది పట్టివేత

హైదరాబాద్, జులై 25— దక్షిణ మధ్య రైల్వే అధికారులు జూన్ నెలలో జరిపిన దాడులలో టిక్కెట్లు లేకుండాగాని, సరియైన టిక్కెట్టు లేకుండాగాని ప్రయాణంచేస్తున్న మొత్తం 12,142 మందిని పట్టుకొన్నారు. వారి నుంచి రూ. 1,70,498 జరిమానాక్రింద మొత్తం వసూలుచేశారు.

లగేజి బుక్ చేయకుండా తీసుకువెడుతున్న కేసులను 7 200 పట్టుకొని, వారినుంచి రూ. 37,305 వసూలుచేశారు.

స్కూలులో నిరర్థకంగా పడివున్న 57 వేల రూపాయల సరుకు

హైదరాబాద్, జులై 25— ఒంగోలు జిల్లా మైనంపాడులోని బేసిక్ ట్రైనింగ్ పాఠశాల. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్పత్తి చేసిన 52 వేల 127 రూపాయలు విలువగల సామగ్రి ఇంతవరకు మార్కెటింగ్ పద్ధతుపాయాలు లేక మూలపడి వున్నాయి.

ఈ విషయాన్ని విద్యాశాఖ మంత్రి నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఆర్. మహానందం అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

మొత్తం ఉత్పత్తిని అంతటిని అమ్మడం సాధ్యంకాదని కూడా అన్నారు.

ఈ పాఠశాలలో తయారైన వస్తువులను ప్రభుత్వంలోని మరే శాఖ అయినా ఉపయోగించవచ్చునా అన్న సమస్యకు పరిశీలన జరుగుతున్నట్టు కూడా శ్రీ నరసింహారావు పేర్కొన్నారు.

తిరువేంద్రం జులై 24— ఇక్కడ జరుగుతున్న ఎడవ అఖిల భారత ఇంటర్ పెన్షన్ బోటింగ్ రేసింగ్ పోటీలలో ఆటు మహారాష్ట్రకు ఆటు ఫైనల్స్‌లో ఒక దానితో మరో కటి పోటీచేయడానికి అర్హత సంపాదించాయి.

నిన్న జరిగిన సెమిఫైనల్స్‌లో తమిళనాడు జట్టు మైసూర్‌ను 5.1 పాయింట్లతో ఓడించింది.

చెరకు ఉత్పత్తిదారుల సమస్యల పరిశీలన

ముఖ్యమంత్రికి పాలకొల్లు సంఘాల విజ్ఞప్తి

టన్నుకు నూరు రూపాయలను ధరగా నిర్ణయించాలని అభ్యర్థన

హైదరాబాద్, జులై 25—

చెరకు పంటకు 1971-72 సీజన్‌లో టన్నుకు వందరూపాయలను ధరగా నిర్ణయించాలని కోరుతూ పశ్చిమ గోదావరి జిల్లాలోని పాలకొల్లు చెరకుపంట అభివృద్ధి మండలి ప్రతినిధివర్గం నేడిక్కడ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఒక మెమొరాండం సమర్పించింది.

ఈ ప్రతినిధివర్గానికి శాసనసభ్యుడు శ్రీ కె. విజయనరసింహరాజు నాయకత్వం వహించారు.

చెరకు సేద్యం ఖర్చులు దాని అధికమైనవనీ, ఉత్పత్తిదారులు ఎకరానికి దాదాపు 1800 రూపాయలవరకు పెట్టుబడి పెట్టవలసివస్తుందిగా వారికి సమకూరుతున్న మొత్తం రాబడి సుమారు రెండు వేల రూపాయలవరకు మాత్రమే వుంటున్నదనీ ఈ ప్రతినిధి వర్గం తెలియజేసింది.

పాలకొల్లు సందదార ఫ్యాక్టరీ సహకార సంస్థకూ, వారిక్రమిక సంఘం చెరకు ఉత్పత్తిదారుల సంఘానికీ తరచుగా ముఖ్యమంత్రికి ఒక విజ్ఞాపనపత్రాన్ని సమర్పించారు.

ప్రస్తుతం చెరకుపంటకు టన్నుకు 78.10 రూపాయల ధర మాత్రమే వుందనీ, ఇది చాల నష్టకరమైనదనీ ప్రభుత్వం వెంటనే జోక్యంచేసికొని ధరలను సవరించకపోతే చెరకు సాగుదారులను అధిక ధరలను పొందడానికి బెల్లం పరిశ్రమకు మళ్ళిపోతుందనీ రాగలదనీ ఈ ప్రతినిధివర్గం హెచ్చరించింది.

సందదార పై కంట్రోల్ తొలగించిన తర్వాత ఫ్యాక్టరీలు ప్రతి టన్నుకు 190 రూపాయలను పొందగలుగుతున్నాయనీ, తమ లాభాలలో కొంత భాగాన్ని ఫ్యాక్టరీలు ఉత్పత్తిదారులకు పంచిపెట్టడానికి సిద్ధం కావాలనీ ఈ మెమొరాండం కోరింది.

సహకార సందదార ఫ్యాక్టరీల మంత్రి శ్రీ ఎ భగవంతరావుకు కూడా ఈ మెమొరాండం ప్రతిని అందజేశారు. చెరకు ధరను టన్నుకు నూరు రూపాయలుగా నిర్ణయించవలసిందిగా కూడా సిఫారసు చేయగలనని మంత్రి వాగ్దానం చేశారు.

ఎయిర్ లైన్స్ ఆఫీసర్ల వేతనాలు పెంపుదల

యజమానులతో ఒప్పందం ఫలితంగా

న్యూఢిల్లీ, జులై 25— పేరవాల్ స్కేళ్ళు అలవెన్సులు సవరిస్తూ ఇండియన్ ఎయిర్ లైన్స్ యజమానులు ఆఫీసర్ల సంఘం ప్రతినిధులు ఒక ఒప్పందం చేసుకొన్నారు.

గత రాత్రి ప్రొద్దుటోయిన తదుపరి చేసుకొన్న ఈ ఒప్పందం 1969 ఎప్రిల్ నుంచి 1973 మార్చి వరకు నాలుగు సంవత్సరాలపాటు అమలులో ఉంటుందని ఎయిర్ లైన్స్ ప్రతినిధి నేటి ఉదయం చెప్పారు.

ఈ ఒప్పందం ఎయిర్ లైన్స్‌లో పని చేస్తున్న 150 మంది ఆఫీసర్లకు వర్తిస్తుంది.

యాజమాన్యం తరఫున శ్రీ ఎం. కె. జసు. కెప్టెన్ ఎ. కె కపూర్, ఆఫీసర్ల సంఘం తరఫున అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ ఎస్. కె. కొప్కార్, శ్రీ ఎం. ఆర్. రంగనాయక్ ఒప్పందంపై సంతకాలు చేశారు.

సవరించిన వేతన స్కేళ్ళ ప్రకారం, జూనియర్ ఫ్లయిట్ అపరేషన్స్ ఆఫీసరుకు ప్రారంభ వేతనం కనీసం 890 రూపాయలు వస్తుంది. ఇంతకుముందు 730 రూపాయలు ఇచ్చేవారు.

ఫ్లయిట్ అపరేషన్స్ ఆఫీసరుకు ప్రత్యేక అలవెన్సుకింద 15 శాతం, రేడియో ఆఫీసర్‌కు 18 శాతం ఇస్తారు.

రవాణా అలవెన్సువంటి ఇతర అలవెన్సులను కూడా తగినంతగా సవరించారు.

ఉపగ్రహ వార్తా విధానం

కరాచీ, చిటగాంగ్‌లలో గ్రౌండ్ స్టేషన్‌ల నిర్మాణం

న్యూఢిల్లీ, జులై 24— ఉపగ్రహాల ద్వారా వార్తలను పంపే పద్ధతిని నెరవేర్చడానికి కరాచీ, చిటగాంగ్‌లలో గ్రౌండ్ స్టేషన్‌లను స్థాపించే కార్యక్రమం ఇదివరకే ప్రారంభమైనట్టు విన్న పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

ఉపగ్రహ వార్తా విధానం అమలులోకి వచ్చినప్పుడు తూర్పు, పశ్చిమ పాకిస్తానుల మధ్య మరింత త్వరగా వార్తల ప్రసారమౌతాయి.

ఉభయ ప్రాంతాలమధ్య సరాసరి ట్రంక్ టెలిఫోన్ సౌకర్యాలు ఏర్పడగలవనీ, టెలివిజన్ కార్యక్రమాలను ప్రసారం చేయడానికి వీలుకలగగలదనీ భావిస్తున్నారు.

రుమేనియా ఇండియా జట్లమధ్య టెన్నిస్ పోటీలు

న్యూఢిల్లీ, జులై 24— ఇండియాతో ఇక పోటీ నాలుగోజులు వున్నదనగా తాము ఇండియాకు రాలమని రుమేనియా టెన్నిస్ జట్టు అఖిలభారత టెన్నిస్ సంఘానికి తెలియచేసింది.

రెండుజట్ల మధ్య పోటీ ఇండియన్ నేషనల్ స్పోర్ట్స్‌క్లబ్‌లో ఈ నెల 30 న ఆగస్టు ఒకటవతేదీన జరుగుతుంది.

బందరు ఆయన్స్ కళ్ళ కొత్త కాంప్లెక్స్ ప్రమాణ స్వీకారోత్సవంలో ప్రసంగిస్తున్న నూతన అధ్యక్షుడు శ్రీ కోకా నారాయణస్వామి నాయుడు. ప్రమాణ స్వీకారం చేయించిన శ్రీ కె. వి. గోపాలస్వామిని కూడా చిత్రంలో చూడవచ్చు

తూర్పు పాకిస్తాన్‌లో సహాయ కార్యక్రమాలు

కెనెడీకి అమెరికా ప్రభుత్వం హెచ్చరిక

తమ రాయబారి పంపిన రహస్య వర్తమానాన్ని వెల్లడి చేయడం తగదని విదేశాంగశాఖ స్పష్టీకరణ

వాషింగ్టన్, జులై 25—

తూర్పు బెంగాల్‌లో పరిస్థితిని గురించి ఇస్లామాబాద్, ఢాకాలోని దౌత్య వర్గాలనుంచి వచ్చిన రహస్య సమాచారాన్ని వెల్లడించిన పక్షంలో పాకిస్తాన్ సహాయ కార్యక్రమాలలో సహకరించబోమని ఎడ్వర్డు కెనెడీని అమెరికా విదేశాంగ శాఖ హెచ్చరించింది.

అమెరికా సెనెట్‌లో కాందిశీకుల వ్యవహారాలు చూసే జుడీషియల్ సబ్‌కమిటీ సమావేశంలో మొన్న సెనెటర్ కెనెడీ ఈ రహస్యాలు వెల్లడించారు.

విదేశాంగశాఖ ప్రతినిధి థార్సిస్ బ్రే విన్న పత్రికలవారితో మాట్లాడుతూ, ఈ రహస్య వర్తమానం సెనెటర్ కు ఎలా తెలిసినదో తనకు తెలియదని చెబుతూ ఇలా పేర్కొన్నారు:

"కాందిశీకుల వ్యవహారాలు చూసే సెనెట్ సబ్‌కమిటీ అధ్యక్షునికి (సెనెటర్ కెనెడీ) ప్రభుత్వం పట్ల విశ్వాసం లేని పక్షంలో ఆ కమిటీలో నిర్మాణాత్మకమైన సంభాషణలు కొనసాగించడం కష్టం."

తూర్పు పాకిస్తాన్‌లో రానున్న కొద్ది మాసాలలో క్షామం వచ్చే అవకాశాలు కలవని వచ్చిన వార్తలను పురస్కరించుకొని ఇస్లామాబాద్‌లోని అమెరికా రాయబారులు, ఢాకాలోని అధికారులు వాషింగ్టన్‌కు కేబుల్స్ సంపారు.

ఈ వర్తమానాన్ని జులై 15 వ తేదీన సెనెటర్ కెనెడీ వెల్లడిస్తూ క్షామానికి సంబంధించిన వార్తలను ప్రభుత్వం తిప్పివేయడం అంతగా వేస్తున్నదని పేర్కొన్నారు.

తూర్పు బెంగాలీలకు సహాయం కృషిని తీవ్రతరం చేయాలని ఆయన విన్నవించారు. ప్రభుత్వాన్ని కోరుతూ తూర్పుబెంగాల్‌లో క్షామ ప్రమాదాన్ని ప్రభుత్వం పరిగణ గుర్తించలేదని ఆరోపించారు.

తూర్పు బెంగాల్‌లో ఆహార సమస్యను జూన్ ప్రారంభం నుంచే అమెరికా సహాయ సంస్థ ఎరిగివున్నదని థార్సిస్ బ్రే చెప్పారు.

తూర్పు బెంగాల్‌లో ఆహార కొరత సమస్యను అమెరికా గుర్తించినట్టు కెనెడీ కమిటీ ముందు జూన్ 28 వ తేదీన విదేశాంగ శాఖ సూచన చేసినదని ఆయన అన్నారు.

తూర్పు బెంగాల్‌కు పోలీసు శిక్షణా బృందాలను అమెరికా పంపనున్నట్టు వచ్చిన వార్తలను బ్రే ఖండించారు.

సెనెట్ ఉపసంఘం ముందు తూర్పు బెంగాల్‌కు అమెరికా పోలీసు బృందాలను పంపుతున్నట్టు ఎడ్వర్డు కెనెడీ చెప్పినట్టు న్యూయార్క్ టైమ్స్ పత్రికలో వచ్చిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ ఆయనపై ప్రకటన చేశారు.

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సరఫరాలో ఆంతర్యం!

వాషింగ్టన్ పోస్టు పత్రిక వెల్లడి

న్యూయార్క్, జులై 25— పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాలు సరఫరాచేయడం దాన్ని బలపరచడం ఇటీవల డాక్టర్ కిసింజర్ పీకింగ్ రహస్యంగా సందర్శించడం తొడ్పడినందుకు చెల్లించిన మూల్యమా?

ఇటీవల విదేశీ సంబంధాల కమిటీ జోవధ్ నివేదికను కలుసుకొన్నప్పుడు ఆ కమిటీ అధ్యక్షుడు ఫుల్‌బ్రైట్ ఈ ప్రశ్న అడిగినట్టు అమెరికన్ కాంగ్రెసు వర్గాలవారు చెప్పారు.

అమెరికాకు ఆయుధ సరఫరాను విరివి చేయడానికి వాషింగ్టన్ తిరస్కరించడం కిసింజర్ రహస్యంగా పీకింగ్ సందర్శించడంలో తొడ్పడినందుకు పాకిస్తాన్‌కు చెల్లిస్తున్న మూల్యమా అని ఆయన ప్రశ్నించారట.

ఈ విషయం తనకు తెలియదనీ నిక్సోన్ సమాధానం చెప్పినట్టు తెలుస్తున్నది.

చైనా డాక్టర్లకు యాస్యోఖాన్ అవార్డులు

న్యూఢిల్లీ, జులై 25— ఇద్దరు చైనా డాక్టర్లకు పాకిస్తాన్‌లో ఇచ్చే అత్యున్నతమైన సివిల్ అవార్డులను ప్రెసిడెంటు యాస్యోఖాన్ ప్రదానం చేసినట్టు ఎ. పి. పి. తెలియజేసినది.

బంగ్లాదేశ్‌కు పోలీసు నిపుణులు

అమెరికా యోచిస్తున్నదని సెనెటర్ కెనెడీ వెల్లడి

న్యూయార్క్, జులై 24— బంగ్లాదేశ్ సమస్యపై అమెరికా తోడ్పాటు రోజు రోజుకు అధికమవుతున్నట్టు కనబడుతున్నది.

బంగ్లాదేశ్‌లో ప్రజల భద్రతా కార్యక్రమాలు ప్రారంభించడానికి పోలీసు నిపుణులను పంపడానికి అమెరికా ప్రభుత్వం యోచిస్తున్నట్టు సెనెటర్ కెనెడీ చెప్పారు.

వియత్నాంలో డీమ్ ప్రభుత్వానికి సహాయపడే నిమిత్తం మొదట ఇటువంటి బృందాలను పంపి, అమెరికా క్రమంగా వియత్నాం సంక్షోభంలో తలదూర్చింది.

అమెరికా పోలీసు అధికారి జాన్ డాక్ బయలుదేరుతున్నట్టు అమెరికా సహాయ శాఖ డైరెక్టర్ హెర్బర్ట్ కిస్ చెప్పారు.

సైనిక కేంద్రాల పటిష్ఠతకు పాక్ చర్యలు

పంజాబ్ సరిహద్దులో

జలంధర్, జులై 24— పంజాబ్ సరిహద్దు పొడవునా తన సరిహద్దు స్థావరాలను పాకిస్తాన్ పటిష్ఠంచేసినట్టు అధికార వార్తలనుబట్టి తెలుస్తున్నది. రిజర్వు సైనికులను ముజాహిద్‌దళాలను సరిహద్దు కేంద్రాలలో నియమించారు. ముజాహిద్‌లు మాజీ సైనికులు. రెగ్యులర్ సైనికాధికారులక్రింద పని చేస్తారు.

పంజాబ్‌తోవున్న సరిహద్దు పాకిస్తాన్ సైన్యం ఎన్నికచేసిన ప్రాంతాలలో రక్షణ ఏర్పాట్లు ఎక్కువచేసినట్టు తెలుస్తున్నది.

"చైనా పింగ్‌పాంగ్ దౌత్య నీతి శాంతికి ప్రమాదకరం"

సినో-సోవియెట్ సంబంధాలలో మార్పులకు రష్యన్ పత్రిక "రెడ్‌స్టార్" నిశిత విమర్శ

మాస్కో, జులై 25—

సినో-అమెరికన్ సంబంధాలు మెరుగు పరచుకొనడానికి జరుగుతున్న ప్రయత్నాలను సోవియెట్ యూనియన్ విమర్శించింది. చైనా "పింగ్‌పాంగ్ దౌత్యనీతి" సోవియెట్ వ్యతిరేకతతో కూడినట్టిదని, ప్రపంచ శాంతికి, కమ్యూనిజానికి ప్రమాదకారి అని రష్యా ఆరోపించింది.

సోవియెట్ రక్షణ శాఖ పత్రిక "రెడ్ స్టార్"లో చేసిన ఈ ఆరోపణలో పీకింగ్‌కు నిక్సన్ పర్యటనను గురించి ప్రస్తావించలేదు. పోలిష్ వార్తా పత్రికలో వచ్చిన వ్యాఖ్యను "రెడ్ స్టార్" ప్రచురించింది.

సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ వార్తా పత్రికలలో ఒకటైన "సోవియెట్ స్కాయారోసియా" అనే పత్రికలో కూడా చైనా వ్యతిరేక వ్యాసాన్ని ప్రచురించారు.

చైనా తన ప్రజలలో జాతీయ దురహంకారాన్ని సోవియెట్ ప్రజల పట్ల విద్వేషాన్ని రెచ్చగొడుతున్నదని ఆ పత్రిక ఆరోపించింది.

సోవియెట్ వ్యతిరేక ప్రచారానికి ఉద్దేశించిన 14 గ్రంథాలు, కరపత్రాలు చైనాలో కలవని ఆ వ్యాసంలో వెల్లడించారు.

సోవియెట్ యూనియన్ పట్ల చైనా వైఖరిని ప్రచారం చేస్తున్నదనీ, సోవియెట్ యూనియన్ ను హిట్లర్ జర్మనీతో పోల్చుతున్నారనీ ఆ వ్యాసంలో పేర్కొన్నారు.

ఇంతో-చైనా పోరాటంపై ఇండియా అచ్చితమైన విధానాన్ని అవలంబించి దక్షిణ వియత్నాం విప్లవ ప్రభుత్వాన్ని గుర్తించాలని కూడా మార్క్సిస్టు వార్తా పోలిట్ బ్యూరో ఒక తీర్మానంలో పేర్కొన్నది.

ఇంతో-చైనా సంబంధాలు, దక్షిణ కొరియా నుంచి అమెరికా సేనలు వైదొలగాలని కూడా కోరారు.

ప్రెసిడెంట్ నిక్సన్ పీకింగ్ పర్యటించాలన్న సంకల్పం చైనాకు విరోధించాలన్న అమెరికా విధానం విఫలం కావడమేనని ఆ తీర్మానంలో చెప్పారు.

1959-60లో కాంప్ డేవిడ్‌లో క్రుశ్చేవ్ ఐసన్‌హోవర్ చర్చల తదుపరి కలిగినట్టు, దుష్పరిణామాలే సినో-అమెరికన్ చర్చలవల్లకూ సంభవించగలవేమోనని కొన్ని ప్రజాస్వామ్య, సోషలిస్టు రాజ్యాలు వెలిబుచ్చుతున్న అభిప్రాయాలతో తాము కూడ ఏకీభవిస్తున్నట్టు మార్క్సిస్టు వార్తా పేర్కొన్నది.

చైనా ప్రభుత్వం సోవియెట్ వ్యతిరేక ధోరణిపట్ల, పాకిస్తాన్ సైనిక ప్రభుత్వానికి చైనా మద్దతుపట్ల కూడా మార్క్సిస్టు వార్తా ఆందోళన వెలిబుచ్చింది.

అయితే రష్యా, ఇండియాలకు వ్యతిరేకంగా అమెరికా, చైనాలు ఏకమౌతున్నవన్న కమ్యూనిస్టు పార్టీ తీర్మానంలో మార్క్సిస్టులు ఏకీభవించలేదు.

నిక్సన్ పర్యటనపై విమర్శ

పీకింగ్ సందర్శించగలనని ప్రెసిడెంట్ నిక్సన్ చేసిన ప్రకటన ఫ్రాన్సు సామ్రాజ్యవాద విధానాలను అమలుజరపడానికి ఉద్దేశించినట్టిదని సోవియెట్ యూనియన్ విన్న విమర్శించింది.

సోవియెట్ జర్నలిస్టు యూనియన్ వార పత్రిక "మలెజామ్"లో ఈ విమర్శ కాన వచ్చింది.

తనను పీకింగ్ ఆహ్వానించినట్టు జులై 16 వ తేదీన నిక్సన్ ప్రకటించినాడే దక్షిణ వియత్నాం- అమెరికా విమాన దాడులు పెరిగినట్టు వార్తలు వచ్చాయని ఆ పత్రిక పేర్కొన్నది.

ఉత్తర వియత్నాం, వియత్కాంగ్‌ల విమర్శ

హాంకాంగ్, జులై 25— చైనాపట్ల ప్రెసిడెంట్ నిక్సన్ చేసిన ప్రకటనపట్ల ఉత్తర వియత్నాం, వియత్కాంగ్‌లు తమ అసంతృప్తిని స్పష్టం చేశాయి.

ఇది అమెరికా దౌర్జన్య ఎత్తుగడలలో ఒక భాగమని ఉత్తర వియత్నాం విదేశాంగశాఖ ఒక ప్రకటనలో విమర్శించింది.

దక్షిణ వియత్నాం విప్లవప్రభుత్వంకూడ ఇదేవిధమైన అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది. అయితే ఇవిరెండూ పీకింగ్‌కు ప్రెసిడెంటు నిక్సన్ పర్యటనను బహిరంగంగా వ్యతిరేకించలేదు.

చైనాతో సంబంధాలు మెరుగుపరచుకొనడానికి యత్నించగలమని ప్రెసిడెంట్ నిక్సన్ చేసిన ప్రకటన ప్రిన్సు నరోదమ్ సిహానౌక్ అనుయాయులలో కూడా ఆసక్తి కలగజేయలేదు.

మార్క్సిస్టు పార్టీ వైఖరి

సామ్రాజ్యవాదులకు, ముఖ్యంగా అమెరికాకు లొంగుబాటు విధానాన్ని ఇండియా విడనాడాలని, చైనాతో మామూలు సంబంధాలు నెలకొల్పుకొనాలని భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కోరింది.

త్రికాలవాణి

మంగళవారం జులై 27

విజయవాడ

ఉ॥ 7.15 లయవిన్యాసం - తిరుచ్చి శంకరన్: మృదంగం, 7.30 వాద్య బృందం 7.45 సంగీత శిక్షణ (జానియ్యులు) 8.30 ఎస్. ఎస్. రామకృష్ణశాస్త్రి: వయోలిన్, మ॥ 12.05 చిత్ర తరంగిణి, 1.00 వనితా వాణి 1.40 పసిడి పండలు, సా॥ 5.30 ఎస్. ఎస్. రామకృష్ణశాస్త్రి: వయోలిన్, 6.15 పురాణ కాలక్షేపం (రామాయణము నుండి) ఎస్. అశ్వత్థ నారాయణ, 6.30 కల్పలత, 7.15 పంటనీమలు, 7.45 యువ భారతి 8.15 అయ్యగారి పోతేశ్వరరావు: వీణ.

హైదరాబాద్ - ఎ

ఉ॥ 6.50 స్తుతిమాల, 7.15 వాసా పద్మనాభం: గాత్రం, 7.45 భగవద్గీత - స్వామి చిన్మయానంద మ॥ 12.05 చిత్రసీమ. 12.20 హిందీపాఠం 1.00 వనితావాణి. 1.40 చిత్రసీమ 2.00 లలితసంగీతం, సా॥ 5.30 హనీ. మహమ్మద్: స్వరమంజరి, వండరీవాడ్: లిఫ్టా, 6.30 గ్రామ్ తాల రేడియోగోష్ఠి, 7.15 పద్యపాఠం. గృహకర్యహణ 7.30 వాసా పద్మనాభం: గాత్రం. 8.30 విరామసంగీతం 8.45 మీరు కోరినపాటలు. 9.15 విజయ వాడవలె.

హైదరాబాద్-బి

ఉ॥ 6.45 మాణిక్ వర్మ, రసూల్ బాయి, 7.15 యువవాణి. మ॥ 2.00 హనీ మహమ్మద్: కాష్ఠాతరంగ్ వండరీవాడ్ లిఫ్టా. 2.30 శ్రీ-కార్యక్రమం, (హిందీ) సా॥ 5.30 యువవాణి. 8.15 ప్రసంగం (హిందీ) 8.30 సుగంధసంగీత్. 9.00 పిల్లిగా వే. 9.30 ఉర్దూలో కార్యక్రమం.

మద్రాసు — ఎ

ఉ॥ 7.00 సంగీతామృతం: నాత్తూర్ ఎ. జి. సుబ్రహ్మణ్యం. 7.30 టి గోవిందరాజ పిళ్ళై సోలోలు: నాదస్వరం. టి. వి. చెల్లయ్య: డోలు, 8.45 చిత్రగానం 9.15 మెల్లిపై: మ॥ 12.00 వీణ, 12.35 ఎస్. జయలక్ష్మి: గాత్రం (తమిళం). 1.00 శ్రీలంక 2.10 వీణ. 2.30 మోహనూ ఎం. కృష్ణమూర్తి. సా॥ 5.00 సౌందరం కృష్ణన్: గాత్రం. 6.30 వాద్య సంగీతం. 6.45 చిత్రగానం. 8.00 అజల సమీక్ష (తమిళం) 8.15 మోహనూ ఎం. కృష్ణమూర్తి (తమిళం) 9.15 మయూరం వి. ఆర్. గోవిందరాజ పిళ్ళై: వయోలిన్. 10.35 ఎస్. జయలక్ష్మి: గాత్రం.

మద్రాసు — బి

ఉ॥ 7.15 సంగీతమంజరి. టి. ఎం. సౌందరరాజన్, 7.30 మద్రాసు ఎ వరకు. మ॥ 1.00 పాశ్చాత్య సంగీతం. సా॥ 5.30 పాశ్చాత్యసంగీతం. 6.30 నేటి అవసరాలు: జనాలా పెరుగుదలను అరికట్టుట-నర్స. 7.15 ఇలయభారతం 9.15 స్పాట్ లైట్. 9.30 పాశ్చాత్య సంగీతం.

ఖార్టూమ్‌లో కాల్పులు

బ్రిటిష్ దౌత్యకార్యాలయం భవనానికి నష్టం

లండన్, జులై 25— సూడాన్ సైనిక టాంకులకు హంతకులకు మధ్య జరిగిన కాల్పులలో మొన్న బ్రిటిష్ దౌత్య కార్యాలయం భవనానికి నష్టం వాటిల్లినట్టు ఇక్కడి తెలియవచ్చింది.

నిన్న ఉదయం, సాయంత్రం కూడా పెద్దయెత్తున కాల్పులు జరిగాయి.

నగరంలో బ్రిటిష్ దౌత్యకార్యాలయం రెండు హోటళ్ళవున్న ప్రాంతాలలో ఇళ్ళు వున్న దుండగులపైకి టాంకులు కాల్పులు జరిపాయి.

అయితే మొత్తంమీద పరిస్థితి ప్రశాంతంగా వున్నట్టు వార్తలు అందాయి.

నిరాలా
ఆదాయకరమైనది
TUL KURNOOL
Nirala
TUNGABHADRA INDUSTRIES LTD KURNOOL
BAR SOAP
TUNGABHADRA INDUSTRIES & CO. KURNOOL
ASP-TIL-35-TEL
ఎక్కువ బట్టలను ఉతుకకలదు.
రోజంతా బట్టలను ఉతకడానికి నిరాలా సబ్బులో ఒకే ఒక చిన్న ముక్క చాలు. బట్టలను పరిశుభ్రంచేసే శక్తిని అత్యధికంగా అది కలిగివుండడమే దీనికి కారణం. తెల్లబట్టలను ధగధగ మెరిసేటట్టు, రంగుబట్టలను ప్రకాశవంతంగాను చేయగలదు. అతి సున్నితమైన సిల్కు, సింథెటిక్ వస్త్రాలతో సహా అన్ని రకాల బట్టలను దీనితో ఉతుక్కోండి.
తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్, కర్నూలు



ఆగస్టు 1 నుండి
ఉదయం ఆటతో పూరుకు
ప్రతి సంవత్సరం స్వామివారికి 5 రోజుల పాటు తెప్పోత్సవం జరుగుతుంది స్వామి పుష్కరిణిలో రంగు రంగుల విద్యుద్దీప తోరణాలతో అలంకరింపబడిన తెప్పరాజహంసలా శోభిల్లుతూంటుంది. కోటిదీపపు ప్రభలతో విరాజిల్లే తెప్పపై మొదటి రెండు రోజులు, వరుసగా శ్రీరామ కృష్ణులను మిగిలిన మూడురోజులు గోవిందుని వుంచి వేదమంత్రపురస్సరంగా వాద్యఘోషతో భక్తులగోవింద నామసంకీర్తనం మధ్య ప్రదక్షిణాలు చేయిస్తారు. కోటిదీపప్రభలతో స్వామి కోనేటి నీటి అలలలో శతకోటి భక్తులనయనాలతో తెప్పపై వేంచేయు తిరుపతి రమణా అంటూ భక్తి పారవశ్యంతో నిండిన హృదయాలతో పుష్కరిణి మెట్లపై గుమిగూడిన లక్షలాది భక్తులు జీవితాన్ని పునీతం చేసుకుంటున్న దృశ్యం చూచి ఆనందించాల్సిందే గాని వర్ణించటానికి భావనకందదు, భాషచాలదు.
చూచి తరించండి



తిరుమల తిరుపతి దేవస్థానంవారు నిర్మించి
శ్రీవేంకటేశ్వరవైభవం
సమర్పణ:: M. చంద్రమౌళి రెడ్డి (ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)
నిర్మాణం: గుళ్లపల్లి నాగేశ్వరరావు డాల్బీ సౌండ్ నిర్మాత.
దర్శకత్వం: P.D. ప్రసాద్
లక్ష్మీఫిలిమ్స్

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2.
Editor: Narla Venkateswara Rao.